
నల్లగొండ
# వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 26, నవంబర్ 2024
16 పేజీలు


## దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది



16లో.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

# యాసంగి వరి సాగుకు సమాయత్తం



2 లో..

- నార్లు పోస్తున్న రైతులు
- రైతు భరోసా కై ఎదురుచూపులు
- అదునులో నాట్లు వేసేందుకు సన్నాహాలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 6,45,085 ఎకరాల ఆయకట్టు
- లక్ష్యానికి మించి సాగు చేసేందుకు సిద్ధమవుతున్న రైతులు

ప్రభాతవార్త, సూర్యాపేట : వానాకాలం వ్యవసాయ పనులు ముగుస్తుండటంతో యాసంగి సీజన్లో వరి సాగుకు రైతులు సమాయత్తమవుతున్నారు. ఒకవైపు వానాకాలం ధాన్యం కొనుగోలు జరుగుతుండగా మరోవైపు యాసంగి నార్లు పోసే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. అదునులో యాసంగి వరి నాట్లు వేసేందుకు సమాయత్తమవుతున్నారు. వానాకాలం ధాన్యం రికార్డు స్థాయిలో ఈసారి దిగుబడి వచ్చింది. సన్నాలు, దొడ్డు రకం దాన్యం పెద్ద మొత్తంలో దిగుబడి కావడంతో రైతులు ధాన్యాన్ని మిల్లులకు, కొనుగోలు కేంద్రాలకు తరలించి అమ్ముతున్నారు. ఈ క్రమంలో యాసంగి సీజన్లో కూడా ఆశించిన స్థాయిలో ధాన్యం దిగుబడి పొందేందుకుగాను రైతులు అదునులో వరి నాట్లు వేసేందుకు సన్నద్ధమవుతున్నారు.




## అంతులేని జాప్యం
# ఇంకెన్నాళ్ళు..?

భువనగిరి, ప్రభాతవార్త : పల్లె ప్రజలకు మెరుగైన సేవలందించాలనే బృహత్కర లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన మండలాలకు శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వం నిధుల లేమీ సమస్యలతో యేండ్ల తరబడి నిత్యం ప్రజలకు సేవలందించే ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయి. పరిపాలన సౌలభ్యం, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు జిల్లాల పునర్విభజనతో పాటు కొత్త మండలాలు ఆవిర్భవించాయి. అందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో అడ్డగూడూరు, మోటకొండూరు మండలాలు నూతనంగా ఏర్పడ్డాయి. ఏడేండ్లు గడిచిపోతున్నా నేటికి కీలకమైన ప్రభుత్వ కార్యాలయాలు ఇరుకు గదులతో పాటు అరకొర సౌకర్యాలు కలిగిన అద్దె భవనాలలోనే అధికార యంత్రాంగం విధులు నిర్వహించాల్సిన దుస్థితి దాపురించింది.

- అద్దె భవనాల్లో.. ప్రభుత్వ కార్యకలాపాలు
- అవస్థల పాలవుతున్న పల్లెప్రజానీకం
- స్థల సేకరణలకే పరిమితమైన పోలీసుస్టేషన్‌ల భవనాలు




2 లో..




## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి లక్ష్యాన్ని
# నీరుగార్చిన ఎక్సైజ్ శాఖ

- మూడు పూలు.. ఆరు కాయలుగా విరాజిల్లుతున్న ఆబ్కారి శాఖ అవినీతి
- రహస్య బెల్టు షాపులు.. నెలసరి మాముళ్లు..
- ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే అనుమతి లేని చోట మద్యం సిట్టింగులు..
- రామన్నపేట సర్కిల్ పరధిలో జోరుగా సాగుతున్న కల్తీ మద్యం విక్రయాలు

చౌటుప్పల్/సంస్థాన్‌నారాయణపురం, ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లో ఎక్సైజ్ శాఖ అవినీతి మూడు పూలు.. ఆరు కాయకులుగా విరాజిల్లుతుంది. ఈ మండలాల్లో ఆబ్కారి శాఖ అధికారులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి లక్ష్యాన్ని నీరుగార్చుతున్నారు.

2లో...

## రైతుల భూములను ఆక్రమించి
# రియల్ దందా



- అడ్డూ అదుపు లేని అక్రమ వెంచర్లు
- అమాయకులకు ఆశచూపి ముంచేయడమేనా...?
- రాజకీయ నేతల,అధికారుల అండదండతోనే జోరుగా ప్లాట్ల విక్రయాలా?
- అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేసేవారే లేరా..?
- ప్లాట్లు కొనుగోలు చేసినవారి పరిస్థితి అగమ్యగోచరమేనా...?
- స్పందించని అధికారులు

2లో...

# యాసంగి వరి సాగుకు సమాయత్తం

మొదటి పేజీ తరువాయి

వ్యవసాయ బోర్లు, బావులు, సాగర్ ఎడమ కాలువ కింద యాసంగికి రైతులు సిద్ధమయ్యారు. మేలు రకం విత్తనాలను కొనుగోలు చేసుకుని నార్లు పోశారు. రైతు భరోసా కోసం రైతులు ఎదురు చూడటం లేదు. ఈ వానాకాలంలో రైతు భరోసా పైకం ప్రభుత్వము రైతుల ఖాతాల్లో జమ చేయలేదు. దీంతో రైతులు సొంతంగానే పెట్టుబడి పెట్టుకుని వానాకాలం వరి సాగు చేశారు. యాసంగి సీజన్ ప్రారంభమైనప్పటికీ నేటికీ ప్రభుత్వము రైతు భరోసా విషయమై స్పష్టత ఇవ్వలేదు. ఎకరానికి 7500 రూపాయలురైతు భరోసా కింద చెల్లిస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదు. దీంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సన్న చిన్న కారు రైతులు సొంతంగా పెట్టుబడి పెట్టుకుంటున్నారు. వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందు ప్రభుత్వము అభిప్రాయ సేకరణ చేపట్టింది. ఎక్కువ శాతం మంది అభిప్రాయ సేకరణలో ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు మాత్రమే రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందించాలని పేర్కొన్నారు. ఐదు ఎకరాల లోపు రైతులకు కూడా రైతు భరోసా కింద పెట్టుబడి సాయం అందలేదు. యాసంగి సీజన్లో పెట్టుబడి సాయం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఆచరణలో అమలవుతుందా అనే విషయాన్ని రైతులు గమనిస్తున్నారు. వానాకాలం లో భారీ వర్షాలు కురవడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండింది. చెరువులు, కుంటలు నిండాయి. వ్యవసాయ బావుల్లోభూగర్భ నీటిమట్టం పెరిగింది. దీంతో రైతులు ఆశించిన స్థాయిలో వానాకాలం వరి సాగు చేసి ఇబ్బందుల నుండి గట్టెక్కారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగర్ ఆయకట్టు కింద 3,85,662 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రస్తుతము సాగర్ డ్యాంలో పుష్కలంగా నీరు ఉంది. ప్రాజెక్టు 590 అడుగుల గాను ప్రస్తుతం 584 అడుగుల వరకు నీరు ఉండడంతో రైతులు సాగర్ నీరు విడుదల చేస్తారని ఆశతో ఉన్నారు. ఈ క్రమంలో వ్యవసాయ పనులు ముమ్మరం చేస్తున్నారు. వచ్చే జనవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో యాసంగి కి సాగర్ నీరు తప్పనిసరిగా విడుదల చేస్తారని నమ్మకంతో రైతులు ఉన్నారు. ప్రభుత్వము సాగునీటి విడుదల కార్యాచరణ ప్రణాళి క ప్రకటించాల్సి ఉంది. కరిగట్టుగూడ చేస్తున్నారు. భూములను దున్ని యాసంగి నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలో సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల పరిధిలో 6,45,085 ఎకరాల ఆయకట్టు ఉంది. సాగరాయకట్టు కాకుండా వ్యవసాయ బోర్లు, బావుల కింద కూడా రైతులు వరి సాగు చేస్తున్నారు. ఆయకట్టులేని గ్రామాల్లో బోర్లు, బావులు రైతులకు ఆధారం. ఈ క్రమంలో ఆయకట్టు మరింత పెరగనుంది. ఎడమ కాలువ పరిధితో పాటు బోర్లు, బావుల కింద సుమారు 7 లక్షల ఎకరాలకు పైగా యాసంగి వరి సాగు చేసే పరిస్థితి కనిపిస్తుంది. లక్ష్యానికి మించి ఎకరాల్లో యాసంగి వరి సాగు చేయనున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ మిర్యాలగూడ నియోజకవర్గాల పరిధిలో 1,56,456 ఎకరాల ఆయకట్టు ఉంది. సూర్యాపేట జిల్లాలో హుజూర్నగర్, కోదాడ, సూర్యాపేట నియోజకవర్గాల పరిధిలో 2,29,206 ఎకరాల ఆయకట్టు ఉంది. ఖమ్మం జిల్లా సత్తుపల్లి, వైరా, మధిర, పాలేరు, ఖమ్మం నియోజక వర్గాల పరిధిలో2,59,423 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. రెండో పంటకు ఎడమ కాలువ నీరు విడుదల చేయగానే ఆయా నియోజకవర్గాల పరిధిలోని ఆయకట్టు పూర్తిస్థాయిలో సాగులోకి వస్తుంది. రైతులకు ప్రయోజనం కలుగుతుంది. ఇది ఇలా ఉండగా శ్రీ వరి సాగు పద్ధతిలో కూడా యాసంగిలోనాట్లు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. శ్రీ వరి సాగులో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందే అవకాశం ఉండడంతో రైతులు శ్రీ వరి సాగుపై ఆసక్తి చూపుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. గత ఐదు ఆరు సంవత్సరాలుగా శ్రీ వరి సాగులో రైతులు మెలకువలను నేర్చుకొని వానాకాలం, యాసంగి సీజన్లలో వరి సాగు చేసి అధిక దిగుబడి సాధిస్తున్నారు. యాసంగి నార్లు పోయడంతో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. వానాకాలం సీజన్ ముగియడంతో యాసంగి సీజన్ పై రైతులు దృష్టి సారించి వ్యవసాయ పనులు ముమ్మరం చేసేందుకు సమాయత్తమవుతున్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి లక్ష్యాన్ని నీరుగార్చిన ఎక్సైజ్ శాఖ

మొదటి పేజీ తరువాయి

నెలసరి మామూళ్లకు అలవాటు పడిన ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్టు షాపుల నియంత్రణలో పూర్తిగా విఫలం చెందినట్లు ఆరోపణలు ఉన్నాయి. మద్యం షాపుల ద్వారా బెల్టు షాపులకు అక్రమంగా మద్యంను సరఫరా చేస్తూ క్వార్టర్‌కు రూ.10 చొప్పున అదనంగా డబ్బులు వసూళ్లు చేస్తూ మద్యం ప్రియుల జేబులను చిల్లుపెడుతున్నారు. కాగా మండలాల్లో ఎక్సైజ్ శాఖ అనధికారిక అనుమతులు ఉన్న గ్రామాల్లో నిర్వహిస్తున్న రహస్య బెల్టు షాపులకు మద్యంను జొమోటో తరహాలో మద్యంను సరఫరా చేయడం.. తనిఖీల్లో భాగంగా ముందస్తుగా మామూళ్లు ఇస్తున్న బెల్టు షాపుల వారికి ముందస్తు సమాచారం ఇస్తూ మిగతా షాపుల్లో హల్‌చల్ చేస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. నారాయణపురం మండలంలోని పలు గిరిజన తండాల్లో అమాయక గిరిజనులపై దాడులు చేస్తూ నాటు సారాయి తయారీ కేసులకే ఎక్సైజ్ శాఖ అధికారులు పరిమితమౌతున్నారు. దీనికి నిదర్శనం ఇటీవల పోలీసు శాఖ ఆధ్వర్యంలో పుట్టపాక, చిమిర్యాల, వెంకంబావితండా, మర్రిగూడెం, వావిళ్లపల్లి గ్రామాల్లో అక్రమంగా బెల్టు షాపులను నిర్వహిస్తున్న నిర్వాహకులను తహశీల్దార్ వద్ద బైండోవర్ చేసినప్పటికీ తిరిగి బెల్టు షాపుల నిర్వాహణ మానుకోని పక్షంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ఆధ్వర్యంలో తహశీల్దార్ వద్ద నిర్వాహకులను ఫోర్ఫిట్ కింద కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. ఈ జరిమానాలే ఎక్సైజ్ శాఖ అధికారుల అవినీతికి నిలువుటద్దంగా నిలుస్తుందని పలువురు మహిళా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లో ఎక్సైజ్ శాఖ ఉన్నదా.. లేదా అన్న మీమాంసంలో ఈ ప్రాంత ప్రజలు గుసగుసలాడుతున్నారు. రామన్నపేట మండల పరిధిలో ఏ గ్రామంలో చూసినా పట్టుగొడుగుల్లా బెల్టు షాపులు పుట్టుకొస్తున్నాయి. ఈ షాపుల్లో అమ్మే మద్యం అమ్మకాలు ఏది కల్తీదో.. ఏది అసలుదో గుర్తు పట్టిన తరహాలో మద్యం అమ్మకాలు కొనసాగిస్తూ మందు బాబుల జేబులు గుల్ల చేస్తున్నారు. ప్రధానంగా చౌటుప్పల్, నారాయణపురం, రామన్నపేట మండలాల్లో ఏ పల్లె చూసినా బెల్టు షాపుల ఆగడాలే రోజు రోజుకు పెచ్చుమీరిపోతున్నాయి. ప్రశాంత వాతావరణంలో జీవనం గడుపుతున్న పల్లెల్లో మద్యంకు బానిసై శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న బెల్టు షాపులను నిరోదించాల్సిన స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది గ్రామాల వైపు కన్నెత్తి చూడటం లేదన్న ఆరోపణలే లేకపోలేదు. ఇదిలా ఉండగా జిల్లా ఎక్సైజ్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ మండలాలతో పాటు తన నియోజకవర్గంలో ఎక్కడా, ఏ పల్లెల్లో బెల్టు షాపులు దర్శనం ఇవ్వవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా ఎక్సైజ్ శాఖ సర్కిల్ కార్యాలయంలో పనిచేసే కొంత మంది సిబ్బంది వైన్స్ షాపుల నిర్వాహకులతో దొడ్డి దారిన చేతులు కలుపుతూ ఎమ్మెల్యే ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. దీంతో సంస్థాన్‌నారాయణపురం, చౌటుప్పల్ మండలాల్లో కల్తీ మద్యం విక్రయాలకు అడ్డూ.. అదుపు లేకుండా పోయింది. రాజదానికి సమీపంలోనే మునుగోడు నియొజవకర్గం ఉండటంతో ఎక్సైజ్ అధికారులు కల్తీ మద్యంను నిరోదించకుండా నెలవారి మామూళ్ల వైపే దృష్టి సారిస్తుండటంతో బెల్టు షాపుల్లో ఎమ్మార్పీ రేట్లను అదిగమించి అందిన కాడికి నిట్ట నిలువున దోచుకుంటున్నా కళ్లెం వేసే నాదుధే కరువయ్యాడు. విచిత్రమేమిటంటే రామన్నపేట మండల పరిధిలో కొనసాగుతున్న కొన్ని వైన్స్ షాపుల్లో ఎమ్మార్పీ రేట్లను ఒక వైపు తగ్గిస్తూ మద్యంను అమ్ముతున్నట్లు కనిపిస్తున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం ప్రతి బాటిల్‌కు రూ.30 నుంచి రూ.50 వరకు బెల్టు షాపుల ద్వారా మద్యం ప్రియుల నుంచి దోచుకుంటూ అదనపు రాబడిని పెంచుకుంటున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కాగా చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లో కొనసాగే వైన్స్ షాపుల నిర్వాహకుల్లో కొంత మంది నిర్వాహకులు బెల్టు షాపులకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకుని అధికారుల కను సన్నల్లోనే దర్జాగా మద్యంను సరఫరా జరుగుతుందంటే ఇక్కడ ఏ స్థాయిలో అవినీతి ఊట చోటు చేసుకుంటుందే అర్ధం పడుతుంది. జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మునుగోడు నియొజకవరగంలో ఏ గ్రామంలో బెల్టు షాపులను నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా క్షేత్ర స్థాయిలో ఎక్సైజ్ శాఖలో పనిచేసే కొంత మంది సిబ్బంది మాముళ్లకు కక్కుర్తి పడి నిబంధనలకు నీళ్లు వదులుతున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు.

# అంతులేని జాప్యం ఇంకెన్నాళ్ళు..?

మొదటి పేజీ తరువాయి

ఎంపీడీవో, తహసిల్దార్, పోలీసు స్టేషన్, మండల విద్యాశాఖ, ఐకేపీ కార్యాలయాల నిర్వహణకు సొంత భవనాలు లేకపోవడంతో నూతనంగా ఏర్పడ్డ మండల కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, పశువుల ఆసుపత్రుల్లో విధులు నిర్వహిస్తూ అధికార యంత్రాంగం కాలాన్ని నెట్టుకొస్తున్నారు. 8 యేండ్లు గడిచిపోతున్నా నిత్యం ప్రజలకు రక్షణ సేవలు అందిస్తున్న పోలీసు స్టేషన్‌లు సైతం సొంత భవనాలు లేక అద్దె భవనాల్లోనే కొనసాగుతుందే తప్ప నేటికి సొంత భవనాల నిర్మాణానికి నోచుకోవడం లేదు. అడ్డగూడూరు, మోటకొండూరు మండలాల్లో నూతనంగా పోలీసు స్టేషన్‌లు ఏర్పడ్డప్పటికి స్థల సేకరణకే భవన నిర్మాణాలు పరిమితం అయ్యాయి. అడ్డగూడూరు మండల కేంద్రంలో పోలీసు స్టేషన్ పశువుల ఆసుపత్రిలో కొనసాగుతుండగా, తహసిల్దార్ కార్యాలయం అద్దె భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయం, ఎమ్మార్సీ భవనంలో ఐకేపీ కార్యాలయం నిర్వహణ పాత గ్రామపంచాయతీ భవనంలోనే అధికారులు కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. అదే అడ్డగూడూరు మండలంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఎంపీడీవో కార్యాలయం ప్రాథమిక పాఠశాలలో, మహిళా సంఘం భవనం అద్దె భవనాల్లో కొనసాగుతుంది. బీసీ గురుకుల పాఠశాల సైతం సొంత భవనం లేకపోవడంతో అరకొర సౌకర్యాలతో పాటు ఇరుకు గదుల్లో కొనసాగిస్తున్నారు. కాగా ... అద్దె భవనాలకు సకాలంలో వేతనాలు చెల్లించక పోతుండడంతో ఇంటి యజమానులు తరుచూ ప్రభుత్వ కార్యాలయాలను ఖాళీ చేయాలంటూ అధికారులకు ఇబ్బందులు తప్పడం లేదు. నిత్యం ఇరుకు గదుల్లో సేవలందిస్తూ 8 యేండ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడంతో స్థానిక ప్రజానీకం తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. పాలకులు పరిపాలన సౌలభ్యం, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కొత్త మండలాలను ఏర్పాటు చేసినప్పటికి ప్రభుత్వ కార్యాలయాలకు యేండ్లు గడిచిపోతున్న సొంత భవనాల నిర్మాణాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోతుండడంతో పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల రూపురేఖలు మార్చేందుకు తక్షణమే పక్కా భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి పల్లె ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను ఏ మేరకు పరిష్కారిస్తారో వేచి చూడాల్సిందే.








# రైతుల భూములను ఆక్రమించి రియల్ దందా

చింతపల్లి, 25నవంబర్, ప్రభాతవార్త:

నాగార్జున సాగర్ హైద్రాబాద్ హైవే రహదారిపై ప్రైవేటు వెంచర్ల జోరు కొనసాగరుతోంది. అటు హైద్రాబాద్ మహానగరానికి ఇటు ప్రపంచ పర్యాటక కేంద్రం నాగార్జున సాగర్‌కు నల్లగొండ జిల్లాలోని చింతపల్లి మండల కేంద్రం అతి సమీపంలో ఉండటంతో రియల్ భూములకు అమాంతం రెక్కలొచ్చాయి.ఇక్కడ భూముల ధరలు చూస్తే చక్కర వచ్చి పడిపోవడం ఖాయం. భూమి క్రయ విక్రయాల వ్యాపారం కోట్లలో ఉంటుంది. ఇది అదునుగా భావించిన రియల్‌ఎస్టేట్ వ్యాపారులు రంగంలోకి దిగి అమాయక రైతులను మభ్యపెట్టి తక్కువ ధరలకు భూములను కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన భూములలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్లాట్లు నిర్వహిస్తూ ధనార్జనే ధ్యేయంగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. తాజాగా గత ఆరు నెలల క్రితం చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతపురి తండా గ్రామపంచాయతీలోని సర్వే నెంబర్ 131,132,133లలో ఒక ప్రైవేట్ వెంచర్ నిర్వాహకులు 10 ఎకరాల 20గుంటలలో వెంచర్ ఏర్పాటు చేశారు.స్థానిక రాజకీయ నేతల,అధికారుల అండదండలు దండిగా ఉడటంతో వెంచర్ నిర్వాహకులు అదే గ్రామానికి చెందిన మహమ్మద్ యూసుఫ్,మహ్మద్ ఇస్మాయిల్ అనే రైతుల భూమి 910.5గజాలు అక్రమంగా ఆక్రమించుకొని వెంచర్‌లో కలుపుకున్నారు.ఇదేంటని అడిగితే మీ దిక్కున చోట చెప్పుకో పోండి అంటూ బెదిరిస్తున్నారని బాధిత రైతులు తమ గోడును వార్త ప్రతినిధితో తమ వెళ్లబుచ్చుకున్నారు.

### వెంచర్‌పై హైకోర్టులో కేసు నమోదు:

చింతపల్లి మండలం ప్రశాంతపురి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని నాగార్జునసాగర్,హైద్రాబాద్ రాష్ట్ర రహదారిని ఆనుకొని నూతనంగా ఏర్పాటు చేసిన ఒక వెంచర్‌పై ఇటీవల ఇదే గ్రామానికి చెందిన భూ యజమానులు మహ్మద్ ఇస్మాయిల్,యూసుఫ్‌లు తమ భూమిని అక్రమంగా ఈ ప్రైవేట్ వెంచర్ యాజమాన్యం ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ కోర్టులో కేసు వేశారు.ఇదిలా ఉండగా, వెంచర్ యాజమాన్యం రాజీకి రమ్మని రైతులను కోరుతున్నట్లు సమాచారం.అక్రమంగా రైతుల భూములను ఆక్రమించుకొని రాజకీయ నాయకుల అండదండలతో భూ వ్యాపారులు రైతులను భయాంధోళకు గురి చేస్తున్నారు.

### భయాంధోళనలో ప్లాట్ల కొనుగోలుదారులు:

ఇదిలా ఉంటే ప్రశాంతపురి రుస్తివాలే వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.ఇప్పటికే ఈ వెంచర్‌పై హై కోర్టులో కేసు కొనసాగుతుండగా, వెంచర్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి వెంచర్ ఏర్పాటు చేసినట్లు ప్లాట్ల కొనుగోలుదారులకు తెలియడంతో, ప్లాట్లు కొనుగోలు చేసిన వినియోగదారులు లబోదిబో మంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వెంచర్‌లో సటర్ ప్లాట్లను ఏర్పాటు చేయడంతోపాటు వెంచర్‌లో డ్రైనేజీ ,నీటి సదుపాయం ,విద్యుత్,రోడ్లు,ఆటస్థలాలు ,కమిటీ హాల్స్ లాంటి సదుపాయాలు కల్పించకపోవడం విడ్డూరంగా ఉంది.లక్షల రూపాయలు వెచ్చించి వినియోగదారులు ప్లాట్లు కొనుగోలు చేయగా, నిర్వాహకులు మాత్రం ఎలాంటి నిబంధనలను పట్టించుకోకుండా పైపై మెరుపులతో ప్లాట్లను విక్రయిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### వ్యాపారం అంతా ఆన్‌లైన్‌లోనే :

ప్రైవేట్ వెంచర్ల వ్యాపారం పూర్తిగా ఆన్‌లైన్‌లోనే కొనసాగుతోంది.ఆదివారం సండే ట్రిప్పుల పేరుతో మందు,విందు భోజనాలతో రాజధాని నుండి వెంచర్‌లో ఏర్పాటు చేసే విందు పార్టీలకు ఆహ్వానిస్తూ అమాయక ప్రజలను మభ్యపెడుతున్నారు.ఆదివారం వచ్చిందంటే చాలు ప్రైవేట్ వెంచర్‌లలో మందు, విందు పార్టీల జోరు అంతింతకాదు.వందల సంఖ్యలో హైద్రాబాద్ నుండి వినియోగదారులను కార్లలో వెంచర్‌కు తీసుకువచ్చి మందు,విందు పార్టీలతో చిందులు వేయిస్తున్నారు.ఇలా అమాయక ప్రజలకు గాలం వేస్తూ తమ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు.అయినా ఇవేవి అధికారులకు కనిపించకపోడం గమనార్హం.



### అక్రమంగా మా లాండ్ కబ్జా చేశారు: మహ్మద్ యూసుబ్ బాధితుడు

కుర్మేడు ఎక్స్‌రోడ్డు సాగర్ హైవే ప్రశాంతపురి తండా గ్రామ పంచాయతీ పరిధిలోని 131,132 సర్వే నెంబర్లలో నా కొడుకు ఇస్మాయిల్‌కు,నాకు 910.5 గజాల భూమి డాక్యుమెంట్ నెంబర్స్ 5857/1996, 1379/1997 కలిగి ఉన్నాము.ఈ సర్వే నెంబర్లలో మా భూమిని అక్రమంగా ఆక్రమించుకొని వెంచర్ ఏర్పాటు చేశారు.మా డాక్యుమెంట్స్‌తో వెంచర్ యజమానులను కలిసినప్పటికీ మీ దిక్కున్నచోట చెప్పుకోండి అని బెదిరింపులకు పాల్పడుతున్నారు.ఇట్టి వెంచర్‌పై హైకోర్డులో 319/2024,320/2024గా కేసు నమోదు చేయడం జరిగింది. అధికారులు స్పందించి మాకు న్యాయం చేయగలరు.

# రైతు సంక్షేమానికి మార్కెట్ పాలక మండలి కృషి చేయాలి





: ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 25:** రైతు సంక్షేమానికి, గిట్టుబాటు ధర అందించేందుకు మార్కెట్ పాలక మండలి కృషి చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మార్కెట్ యార్డులో నిర్వహించిన మొట్టమొదటి పాలకమండలి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి నా వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రైతులు పండించిన దాన్యం, ఆపరాలు, పత్తి తదితర పంటలకు ప్రభుత్వం అందించే మద్దతు ధర వారికి అందించేందుకు పాటుపడాలన్నారు. ఈ సందర్బంగా ఐదు కోట్ల రూపాయలతో మార్కెట్ యార్డులో సీసీ డ్రైనేజీలు, అదనపు మార్కెట్ గోధుమలు, పెద్దవూర సబ్ యార్డులో కమర్షియల్ కాంప్లెక్స్, ఏర్పాటు, మట్టిని నింపడం, తిరుమలగిరి సబ్ యార్డులో వే బ్రిడ్జి ఏర్పాటుపై చర్చించి పాలకమండలి ఆమోదించారు. అదేవిధంగా కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, తేట్టేకుంట గోదాం వరకు రోడ్డు ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే జైలుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మార్కెట్ పాలక మండలి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కళాశాల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనువమ నరేందర్ రెడ్డి, తహసిల్దార్ రఘు, సెక్రెటరీ వెంకటరెడ్డి, డైరెక్టర్లు ఈదయ్య, గౌస్, మంగమ్మ, రాము, శంకర్, పాండు నాయక్, లక్ష్మయ్య, సిబ్బంది సైదులు, ఖలీల్, రామంజి పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న ఎంఎల్‌సి పదవికి తక్షణమే రాజీనామా చేయాలి

బొంగరాల యేసురాజు



**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 25:** కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కుల రాజకీయాలకు తెర లేపుతూ, రాష్ట్ర నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను, ప్రజాస్వామ్యాన్ని తప్పుదోవ పట్టిస్తున్న తీన్మార్ మల్లన్న తక్షణమే రాజీనామా చేయాలని సాగర్ నియోజకవర్గ యస్సి సెల్ నాయకులు బొంగరాల యేసురాజు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజాస్వామ్య పద్ధతిలో కులాలకు,మతాలకు అతీతంగా పోటీ చేసి పార్టీ ఓట్లతో ఎమ్మెల్సీ గా విజయం సాధించి,కుల రాజ్యకీయాలకు తెరలేపి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు రాసిన స్క్రిప్ట్ చదువుతూ కుందూరు జానారెడ్డిపై విమర్శలు చేయడం నీ స్థాయికి తగువ కాదన్నారు. ఆయన హయంలో తీది,శీది,శీగి లను రాజకీయ ప్రజా ప్రతినిధులుగా నియ మించిన చరిత్ర తెలుసు కోవాలని, మహా నియురలి విగ్రహామును అడ్డుపెట్టుకొని కుల రాజకీయాలకు తెర లేపుతూ సంస్కారం లేని మాటలు మాట్లాడుతూ నీ దిగజారుడు తనం నిరూపించు కున్నా వన్నారు. ఇతర కులాల ఓట్లు వద్దు అనడం కాదు,నీకు దమ్ముంటే తక్షణమే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ఏబీవీపీ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ గా ఝాన్సీ ఎన్నిక



*హాలియా ప్రభాత వార్త నవంబర్ 25:*

తెలంగాణ ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ ఈ నెల 22, నుండి 24 తేదీల్లో గోరఖ్పూర్ లో జరిగిన 70వ జాతీయ మహాసభలలో సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికయ్యారు. అనుముల మండలం శ్రీనాదపురం(అంబట్పల్లి) గ్రామానికి చెందిన ఝాన్సీ హైదరాబాద్ ఎల్.ఎల్.బీ రెండవ సంవత్సరం చదువుతున్నారు. ఆస్థానం తనకు దక్కినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని,జాతీయ భావంతో జాతీయ పునర్నిర్మాణానికి కృషి చేస్తున్న విద్యార్థి పరిషత్ అనేక సమస్యల పైన నిరంతరం ఉద్యమాలు చేస్తూ విద్యార్థి, నిరుద్యోగ, ప్రజలకు అండగా నిలుస్తున్న విద్యార్థి పరిషత్ లో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తన పైన విశ్వాసం తో బాధ్యతను ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం, అఖిల భారత స్థాయి అధికారు లకు ధన్య వాదములు తెలియజేశారు. సంస్థ చెప్పిన ఏ పని నైనా బాధ్యతగా స్వీకరించి సంస్థ కోసం, సమాజం కోసం పని చేస్తూ తన పైన ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఝాన్సీ గతంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా, నగర కార్యదర్శిగా, రెండుసార్లు జాతీయ కార్యవర్గ సభ్యురాలుగా పనిచేశారు.

## అయ్యప్ప స్వామి మహాపడి పూజ మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

*ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 25*



బుధవారం అనుముల లోని ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో (పాత ఎn కాలేజ్) సాయంత్రం 635ని"లకు స్థానిక శాసన సభ్యులు శ్రీ కుందూరు జయ వీర్ స్వామి ఆద్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవం కావున స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు అల్పాహారం స్వీ మనవి చయనైనది ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాలసాని చంద్రశేఖర్ యాదవ్,సాగర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఈర్ల రామకృష్ణ,తిరుమలగిరి సాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమవత్ కృష్ణా నాయక్,చంద్రమౌళి,కాటు కృష్ణ,అంజి, శివ , యశ్వంత్ పాండు, మోతి, తదితరులు పాల్గొన్నారు

## అద్వానంగా మారుతున్న గ్రామీణ రోడ్లు కనీస మరమ్మతులకు నోచుకోని వైనం

రోడ్లపై నరక ప్రాయపు ప్రయాణం

**దేవరకొండ, ప్రభాత వార్త, నవంబర్ 25:** దేవరకొండ నియోజకవర్గం పరిధిలో పంచాయతీరాజ్ శాఖలో గ్రామీణ రోడ్ల పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతుంది. పలు ప్రాంతాలలో రహదారులు మరమ్మతులకు నోచుకోలేక గ్రామీణ రవాణా వ్యవస్థ దారుణంగా తయారవుతుంది. మొత్తం మీద నియోజకవర్గంలో రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా తయారైంది. కురిసిన వర్షాలకు గ్రామీణ రోడ్లు దెబ్బతిని గుంతలుగా ఏర్పడ్డాయి. దేవరకొండ నుంచి తాటికోల్ వెళ్లే రహదారిలో ఎటుచూసినా గుంతల మాయంగా తయారయింది. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. పలు ప్రాంతాలలో ఇంతవరకు ఏర్పడిన గుంతలకు కనీసం మట్టి కూడా వేసిన పాపాన పోలేదు. రహదారులకు మరమ్మతుల మోక్షం ఎప్పుడూ అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.



# నేరాలు-దారుణాలు

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*కేతేపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త:*

తుంగతుర్తి గ్రామానికి చెందిన ఉప్పుల మల్లయ్య(45) అను వ్యక్తి అతను తన కుటుంబ అవసరాల నిమిత్తం అప్పులు చేసి అప్పులు తీర్చలేక మనస్థాపంతో శనివారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా సూర్యాపేట ఏరియా హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ సోమవారం చనిపోగా కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు సాయంత్రం కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం తరువాత పార్థివ దేహాన్ని అతని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని కేతేపల్లి ఎస్ఐ శివతేజ తెలిపారు.

## లారీ ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

*మాడుగులపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త :*



మాడుగులపల్లి మండలంలోని అభంగాపురం గ్రామానికి చెందిన షేక్ మౌలానా (34)మాడుగుల పల్లిలో కారు మెకానిక్ షాప్‌లో పని చేస్తున్నట్లు, పని ముగించుకొని కుక్కడం మీదుగా అభంగాపురం వెళుతుండగా మైసమ్మ గుడి క్రాస్ రోడ్ వద్ద లారీ ఢీకొట్టడం తో తీవ్రంగా గాయపడినట్లు స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం బాధితున్ని హైదరాబాద్‌కు తలిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. లారీ, ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితునికి అప్పగించిన పోలీసులు

**పెద్దవూర, నవంబర్ 25 ప్రభాతవార్త:**



మండలంలోని ప్రజలు ఎవరైనా తమ సెల్‌ఫోన్‌లు పోగొట్టు కున్నట్ల యితే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్ఐ వీరబాబు అన్నారు. సోమవారం రమావత్ గోపాల్‌కు పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రమావత్ గోపాల్ 12.12.2023లో ఐక్యూ మొబైల్ పోగొట్టుకోగా పోలీస్ వారు సీఈఐఆర్ ద్వారా తన యొక్క ఐఈఐయుఈ మొబైల్‌ను ట్రే చేసి అతనికి అందజేశామని తెలిపారు.

## విద్యుత్ కు అంతరాయం

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 25:** ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు ఉదయం 9:00గంటల నుండి మధ్యాహ్నం 4:00 గంటల వరకు ట్రాన్స్‌కో 400కొత్త లైను వేస్తూ ఉండడం వలన 33/11రేజు యాచారం సబ్ స్టేషన్ నుండి వచ్చే 11రేజు ఇండస్ట్రీయల్ ఫీడర్ 11 రేజు మారేపల్లి ఫీడర్ పరిధిలోని బాలాజీ రైస్ మిల్, ఇండస్ టవర్, మారేపల్లి, కె కె కాల్స్, గ్రామాలకు కరెంటు సరఫరా నిలిపి వేసున్నట్లు హాలియా ఏఈ ధనరాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి అంతరాయమునకు పై గ్రామాల పరిధిలో ఉన్న విద్యుత్ గృహ,వాణిజ్య, పరిశ్రమల వినియోగదారులు మరియు రైతులు విద్యుత్ సిబ్బందికి మరియు అధికారులకు సహకరించాలని కోరారు.

## ఆలయాల్లో అభిషేకాలు

**నడిగూడెం, నవంబర్ 25, ప్రభాతవార్త.** కార్తీక మాసంలో భాగంగా మండలంలోని శివాలయాల్లో కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు చేపట్టగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. పంచామృతాలతో అభిషేకాలు చేశారు. స్థానిక శ్రీ కోదండ రామస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో అభిషేకాలు జరిగాయి. ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, వరదాచార్యులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. చివరి సోమవారం కావడం తో ఆలయాలు భక్తులతో కిక్కిరి సాయి. పరమేశ్వరుడు అభిషేక ప్రియుడు కావడంతో భక్తులు అభిషేకాలు చేశారు. కోరిన కోర్కెలు తీరాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించారు. సిరిపురం, వేణుగోపాలపురం, రత్నవరం, రామాపురం, శ్రీరంగాపురం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో కార్తీక సోమవారం వేడుకలు ఘనంగా జరిగాయి. పలువురు భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. తీర్థప్రసాదాలు వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

# ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

## పట్టని అధికారులు

ఫోటో. కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు (02)నడిగూడెం, నవంబర్ 25: ప్రభాతవార్త. మండలంలోని రామాపురం గ్రామం సర్వేనెంబర్ 190 భూమిలోవిద్యుత్ వైర్లు ప్రమాదకరంగా మారాయి. మరి కిందికి వేలాడుతున్నాయి. తరచూ కోత మిషన్లు గడ్డిలోడ్లు తిరుగుతూ ఉంటాయి. గత సంవత్సరం గడ్డిలోడు ప్రమాదానికి గురైంది. పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వానాకాలం వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో ధాన్యం లోడుతో వాహనాలు ప్రయాణిస్తున్నాయి. విద్యుత్ తీగలు కిందికి ఉండడంతో అత్యంత జాగ్రత్తగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. తీగలను పైకి బిగించాలని అధికారులకు పలుసార్లు విన్నవించినప్పటికీ స్పందన



కొరబడిందని రైతులు అంటున్నారు. గతంలో జరిగిన ప్రమాదాలను రైతులు గుర్తు చేస్తున్నారు. యాసంగి వ్యవసాయ పనులు కూడా ప్రారంభం అయిన నేపథ్యంలో తీగలను పైకి బిగించే విషయంలో అధికారులు శ్రద్ధ వహించాలని రైతులకు కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే స్తంభాన్ని ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా చూడాలని రైతులు కోరుకుంటున్నారు.

# తేమశాతం పరిశీలన

*నడిగూడెం, నవంబర్ 25, ప్రభాతవార్త.*




స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారము కోదాడ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎల్లయ్య, తాసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ తనిఖీ చేశారు. ధాన్యంలో తేమశాతాన్ని పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం ఉండాలని లేనిపక్షంలో ధాన్యము కొనుగోలు చేయడము ఇబ్బందికరమని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ధాన్యాన్ని లోడ్ చేసి పంపాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రామలక్ష్మి, ఏఈఓ పిచ్చయ్య పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలను కల్పించాలి

*మునగాల నవంబర్ 25 (ప్రభాతవార్త )*



ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ప్రసాద్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం పార్టీ నాయకులు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మౌలిక వసతులు లేవని ఆయన అన్నారు రైతులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చెయ్యాలని ఆయన సూచించారు. అసౌకర్యాలతో వారిని ఎటువంటి ఇబ్బందు లకు గురి చేయవద్దని ఆయన కోరారు. నిబంధనల మేరకు కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి కానీ బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*మునగాల నవంబర్ 25 (ప్రభాతవార్త )*

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతుల శిక్షణ కార్యక్రమాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి రాజు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయంపై మెలకువలు నేర్పేందుకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమంలో భాగంగా నేడు వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం అనే అంశంపై వ్యవసాయ శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పురుగు మందు పిచికారి డ్రోన్ల ద్వారా చేసే రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**నడిగూడెం, నవంబర్ 25, ప్రభాతవార్త.** అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సోమవారం కోదాడ రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. మండలంలో అతిపెద్ద రెవెన్యూ గ్రామము అయినందున పెద్ద ఎత్తున ధాన్యం దిగుబడి వస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రము ఏర్పాటు చేయకపోవడంతో రైతులు మధ్య దళారీలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో వివక్షత చూపటము సరైనది కాదన్నారు. గ్రామంలో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నందున వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల మానిటరింగ్ కమిటీ నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి త్రవ్వకాలపై రైతుల ఆగ్రహం

*కోదాడ నవంబర్ 25 ప్రభాతవార్త*



ప్రభుత్వముల నుండి కొద్దిమంది వ్యక్తులు ఆక్రమంగా మట్టిని పట్టణంలోని వెంచర్లకు వేలాది రూపాయలకు విక్రయించుకుంటున్నారని మండల పరిధిలోని రెడ్ల కుంట గ్రామానికి చెందిన రైతులు మట్టి తోలకాలను అడ్డుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది..మండల పరిధిలోని కాపుగల్లు రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 292లో ఉన్న ప్రభుత్వ భూమిని నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న వాహనాలను రెడ్లకుంట రైతులు అడ్డుకున్నారు. రెడ్ల కుంట గ్రామానికి చెందిన పలువురు రైతులు మాట్లాడుతూ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న 292 సర్వే నెంబర్లు ఉన్న ప్రభుత్వ భూమి పది నుంచి 20 అడుగుల లోతు తవ్వుకుంటూ ప్రొక్లైనర్ సహాయంతో వెంచర్లకు వేల రూపాయలకు అమ్ముకుంటున్నారు. దీంతో ఆగ్రహించిన రైతులు అడ్డుకున్నారు. రైతులు అడ్డుకోవడంతో మట్టి దందా చేసే వాళ్ళు,అక్కడ ఉన్న టిప్పర్ల తో పరారయ్యారు. ప్రభుత్వ భూమిలో ఉన్న గుట్టలను తవ్వుతూ ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఆర్ ఐ రాజేష్, తమ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.సదరు గ్రామస్తులు రైతులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున ప్రొక్లైన్లను పరిశీలించారు. పోలీసులు డ్రైవర్ల కోసం ఆరా తీశారు. రెడ్లకుంట గ్రామం నుండి పొలాల మీదుగా బీటీ రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు ఇంతలో దీనిని ఆక్రమించుకోవాలని కొందరు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను కాపాడాలి అని కోరుతున్నారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడి

**నడిగూడెం, నవంబర్ 25, ప్రభాతవార్త.**స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం అత్యంత ఘనంగా భక్తుశ్రద్ధలతో సోమ వారం నిర్వహించారు. మండలంలోని పలువురు అయ్యప్ప భక్తులు 40 రోజుల పాటు అయ్యప్ప దీక్ష చేపట్టి శబరిమలై బయల్దేరి వెళ్లారు. సందర్భంగా సాయిబాబా ఆలయం లో ఇరుముడి కట్టుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మండలం రోజులు కటోర దీక్షలను ఆచరించిన అయ్యప్ప స్వాములు అయ్యప్ప దర్శనం నిమిత్తం శబరిమలై బయలు దేరారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్ప స్వాముల కుటుంబ సభ్యులు, బంధువులు శబరిమలై వెళ్తున్న వారికి వీడ్కోలు చెప్పారు.




# సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని

*మునగాల నవంబర్ 25 ప్రభాతవార్త*



నవంబర్ 29, 30, డిసెంబర్ 1న సిపిఎం పార్టీ జిల్లా మూడవ మహాసభల సందర్భంగా గాంధీ పార్క్ లో నవంబర్ 29న జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున రెడ్డి అన్నారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్ర కలిగిన సూర్యాపేట గడ్డపై భారత కమ్యూనిస్టు పార్టీ మారుతిస్తూ సిపిఐ (ఎం ) మహాసభలు ఈనెల 29, 30, డిసెంబర్ 1 న తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరుగు మహాసభల సందర్భంగా 29న జరుగు బహిరంగ సభకు మండలం నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను సమీకరించి బహిరంగ సభను జయప్రదం చెయ్యలని పిలుపునిచ్చారు. 3వసారి కేంద్రంలో బిజెపి చావు తప్పి కన్ను లొట్టబోయినట్లుగా అధికారంలోకి వచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూల విధానాలను కొనసాగిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేయడంలో ఎలాంటి మార్పు రాలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల అసంతృప్తికి గురి కావడంతో టిఆర్ఎస్ ని ఓడించి కాంగ్రెస్ ను అధికారంలోకి తెస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒకటి రెండు తప్ప మిగతా అమలు చేయడంలో చిత్తశుద్ధి కనబడటం లేదని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల పైన సిపిఎం పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు దేవర వెంకటరెడ్డి, చందా. చంద్రయ్య శ్రీకాంత్ వర్మ, మండల కమిటీ సభ్యులు విజయలక్ష్మి, జ్యోతి,స్టాలిన్ రెడ్డి,వెంకటాద్రి, బచ్చల కూర స్వరాజ్యం, షేక్ సైదా, వెంకట్ కోటమ్మ, మామిడి గోపయ్య, మల్లారెడ్డి, రేఖ లింగయ్య, నందిగామ సైదులు, పిచ్చయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం పరమాత్ముని సేవతో సమానం

*కోదాడ నవంబర్ 25 ప్రభాతవార్త:*

అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయటం స్వామి సేవతో సమానమని మార్కెట్ కమిటీ సెక్రటరీ రాహుల్ అన్నారు. సోమవారం హుజుర్ నగర్ రోడ్డు బైపాస్ వద్ద క్రీ. శే స్వర్గీయ గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలం నందు 15 వ రోజు 600మంది అయ్యప్ప, శివ, సర్వ దీక్ష స్వాములకు అన్నదానం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సేవా, భక్తి భావంతో మెలగాలని తద్వారా సమాజం మెరుగు పడుతుందని అన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమలు నిర్వహిస్తున్న గాలి శ్రీనివాస్ నాయుడును అభినంధించారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు గాలి శ్రీనివాస్ నాయుడు, గడ్డం వెంకటసూర్య రెడ్డి, అయ్యప్ప స్వాములు, శివ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# మతాలకు అతీతంగా పేద వారికి సహాయం చేస్తాం

.చింతలపాలెం ( ప్రభాత వార్త) నవంబర్ 25 :

మతాలకు అతీతంగా పేద వారికి సహాయం చేస్తా అని ముస్లిం మత పెద్దలైన జనాబ్ సయ్యద్ ఖలీల్ పాషా ఖాద్రీ, మొహమ్మద్ నయీమ్ ఖాన్ సాహెబ్ ( విశ్రి )లు అన్నారు.. సోమవారం మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మధర్ సా అల్ హబీబ్ సల్లెల్లాహూ అలైహి వసల్లమ్ స్కూల్ ప్రారంభోత్స వానికి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి స్కూల్ ప్రారంభించారు.. తదనంతరం వారు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కిష్టాపురం గ్రామంలో ప్రారంభించినటువంటి మధర్ సా స్కూల్స్ మాత్రమే కాదు అనేక గ్రామాలలో వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేశామని, బోర్ వెల్స్ వేయించమని, అలానే పేద ఆడ పిల్లల పెళ్లిళ్లకు తగినంత సాయం చేస్తూ ముందుకు సాగిపోతున్నట్లు తెలిపారు... తాము గత 30 సంవత్సరాల క్రితం తెలంగాణ రాష్ట్రంలో జన్మించి విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తదుపరి అమెరికా కు వెళ్లి ఉద్యోగరీత్యా అక్కడే స్థిరపడినట్లు,ఉద్యోగరీత్యా పదవి విరమణ పొందిన తరువాత తాను పుట్టి పెరిగినటువంటి తెలంగాణ రాష్ట్రానికి ఎంతో కొంత సహాయం చేయాలనే సంకల్పంతో కుల, మతాలకు అతీతంగా ప్రజలు బాగుపడేలా వారికి అవసరమగు మదర్సాలు, వాటర్ ట్యాంక్ లు, పేద ప్రజల పెళ్లిళ్లకు, మధర్ సా లో చదువు చెప్పించే గురువులకు జీతభత్యాలు ఇచ్చుకుంటూ, మధర్ సా లో ఉన్న పేద ప్రజల



పిల్లలకు ఎప్పటికప్పుడు వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ వారు మంచి చదువులు చదివి భవిష్యత్ లో వృద్ధుల్లోకి వచ్చేలా చేయాలని లక్ష్యంతో తమ కుటుంబ సభ్యులు అందరూ కలిసి ఇటువంటి మంచి పనులు చేస్తూ ముందుకు కొనసాగుతున్నట్లు తెలిపారు ..అదే విధంగా డా.మొహమ్మద్ నయీమ్ ఖాన్ సతీమణి అయినటువంటి షాకీరా సుల్తానా సాహిబా జ్ఞాపకార్థంగా క్రిష్టపురం గ్రామంలో మరొక మధర్ సా స్కూల్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో హాఫీజ్ షేక్ అల్లాబక్ష్ ( హజరత్ బాబా ),గ్రామ పెద్దలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భీమలింగేశ్వర ఆలయంలో ఏకరుద్రాభిషేక పూజలు

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త,నవంబర్ 25



హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీ పార్వతి సహిత భీమలింగేశ్వరస్వామి దేవాలయం లో పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకొని సోమ వారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే పెద్ద ఎత్తున మహిళా భక్తులు ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి పూజలు చేశారు. ప్రధాన అర్చకులు రెంటాల రవిశర్మ, దేవులపల్లి సుబ్రమణ్యశర్మ ల ఆధ్వర్యంలో స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పూజలు, పంచామృతాలతో అభిషేకాలు ఈ సందర్భంగా నిర్వహించారు. అలాగే దేవాలయంలో అన్నమయ భజన మండలి చే భజన కీర్తనలు, లలిత సహస్రనామార్చనలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు శ్రీనివాసరెడ్డి, చిన్నం సురేష్, బెల్లంకొండ అమర్, రవీందర్ రెడ్డి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి ..

### మహాసభలను జయప్రదం చేయాలి

.. మిర్యాలగూడ.25 ప్రభాతఎర్త

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించాలని దీనికి కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. డిసెంబర్ 2 3 4 తేదీలలో మిర్యాలగూడలో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య అధ్యక్షతన సోమవారం సాయంత్రం మిర్యాలగూడలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. ఎన్నికల ముందు పాలకులు అనేక హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారని, ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామస్థాయిలో ఉద్యమాలు చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యలే పరిష్కారం లక్ష్యంగా ఉద్యమాలు చేయాలన్నారు. కమ్యూనిస్టుల పోరాటాల వల్లనే కష్ట జీవుల సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణ చేసుకుంటూ కాలయాపన చేస్తున్నారని





విమర్శించారు. మతం పేరిట ప్రజల్లో విద్వేషాలు సృష్టించి ప్రజా సమస్యలు పక్కా దారి పట్టే విధంగా పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు చేపట్టాలని కోరారు. డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడ లో సిపిఎం జిల్లా మహాసభలు జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని కోరారు.డిసెంబర్ 2న మహా ప్రదర్శన భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, డబ్బికార్ మల్లేష్, బంద శ్రీశైలం, కందాల ప్రమీల, పాలడుగు నాగార్జున, కూన్ రెడ్డి నాగిరెడ్డి, సయ్యద్ హషం, సిహెచ్ లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## రూబియా ను అభినందించిన ప్రిన్సిపల్ తాళ్ల నీలిమాదేవి

ప్రభాత వార్త పోచమ్మ మైదాన్

కార్పొరేషన్ వరంగల్ శంభునిపేట లోని టీజీ ఎంఆర్జెసి గర్ల్స్ 2 ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీ చదువుతున్న రూబియా రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ పోటీలలో అండర్ 19 ఇయర్స్ వెయిట్ లిఫ్టింగ్ 59 కేజీ విభాగంలో పాల్గొని బంగారు పతాకాన్ని సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనందుకు గాను టీజీ ఎంఆర్జెసి ప్రిన్సిపల్ తాళ్ల నీలిమాదేవి రూబియా ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె ను పిఈటి జ్యోతి. ఉపాధ్యాయ బృందంతో పాటు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీజీవో ఉపాధ్యక్షుడు రఘుపతి రెడ్డికి సన్మానం

ఐనవోలు,ప్రభాతవార్త

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసో సియేషన్ ఉపాధ్యక్షులుగా ఐనవో లు ఎంపీఓ గోపు రఘుపతి రెడ్డి ఎ న్నికైన సందర్భంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఆయనను ఎంపీడీవో పులి వెంకటే శ్వర్లు తో పాటు సిబ్బంది ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా టీజీవో ఉపాధ్య క్షులు ఎన్నిక రఘుపతి రెడ్డి మాట్లా డుతూ ఉద్యోగుల సమ స్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరి ష్కారం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.కార్యక్రమంలో సూపరింటెంట్ రూపేష్, మండల పిఆర్ఏఈ సత్య నారాయణ,ఏపీఓ కుమారస్వామి ,హనుమకొండ జిల్లా పంచాయతీ కార్యద ర్శుల సంఘం అధ్యక్షుడు జనుగాని అశోక్ గౌడ్,రాష్ట్ర పంచా యతీ కార్యదర్శుల అసోసియేట్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ,రాష్ట్ర కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం అ ధ్యక్షులు జను గానీ యశ్వంత్ ,పం చాయతీ కార్య దర్శు లు కిషోర్, రాజ్ కుమార్, రఘురాం ,కారోబా ర్లు,కంప్యూటర్ ఆపరేటర్లు ,గ్రామ పంచాయితీ సి బ్బంది ఉన్నారు

## సమస్యలు పరిష్కరించాలి

ఐనవోలు,ప్రభాతవార్త

ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.సోమవారం మం డల కేంద్రంలో సిపిఎం పార్టీ మహా సభ బూర సుధాకర్ అధ్య క్షతన జరి గింది.సమావేశానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి లింగయ్య హా జరై మాట్లాడుతూ మండలంలోని అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని వాటిని వెంటనే పరిష్క రించాలని డిమాండ్ చేశారు.ఐనవో లు దేవస్థానం జాతర జనవరిలో ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడా లని అన్నారు.ఆలయ పాలక మం డలిని జాతర ప్రారంభం ముందే ప్రకటిస్తున్నారని అలాకాకుండా ముందే అన్ని రాజకీయ పార్టీలతో పాలక మండలి ఏర్పాటు చేయాలన్నారు.ఒకే పార్టీకి చెందిన వారిని నియమించడం వల్ల ఆలయ అభివృద్ధి విషయంలో ఏం జరుగు తుందో భక్తులకు అర్థం కాని పరి స్థితి ఉందన్నారు.వెంటనే ఎండో మెంట్ అధికారులు స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని అన్ని రాజకీయ పార్టీలతో పాలక మండలిని నియ మించాలని లింగయ్య ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం నూతన కమి టీని ఎన్నుకున్నారు.నూతన కార్య దర్శిగా నాగరాజు,సిపిఎం గ్రామ కార్యదర్శిగా మడిగే నాగరాజును మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు.

## సాలమ్మకు నివాళులు అర్పించిన రేగట్టె

నార్కట్‌పల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన జాల పార్వతమ్మ అకాల మరణం చెందారు.సోమవారం ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజి చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి.మాజి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,చెర్వుగట్టు మాజి సర్పంచ్ మల్ల బాలకృష్ణ తదితరులతో కలిసి ఆమె కుమారుడు జాల ముకుంద మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపి ఓదార్చారు.

## కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా పరమేశ్వరునికి పంచామృతా భిషేకములు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పరమేశునికి లక్ష బిల్వార్చన, నామస్మరణ, సప్తహారతులు, పూజాది కార్యక్రమాలు ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ దంపతులు, నిడిగొండ కళ్యాణి, మల్లెబోయిన శ్రీనివాస్ దంపతులు, కాలురాం దంపతులు, దూదిమెట్ల స్రవంతి,పద్మ, కవిత, రమ్య, మల్లమ్మ, శైలజ,రజిత, సుజాత, వడ్డెగోని నాగమణి, శేఖర్ రెడ్డి, మోహన్‌రావు, సంతోష్ , యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెల్లుట్ల పత్తిపరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్ల శివారులోని ఓ పత్తిపరిశ్రమలో పత్తిదగ్ధమైన సంఘటన సోమవారం నెలకొంది. లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామంలోని తాజ్ శైలని కాటన్ మిల్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో భారీగా పత్తి దగ్ధమైంది. ఈసంఘటనపట్ల సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, ఈ పత్తి పరిశ్రమలో ప్రమాదం ఎలా సంభవించింది, ఎంతమేర నష్టం వాటిల్లిందనేది తెలియాల్సి ఉంది.

## డిగ్రీ పరీక్షలు వాయిదా

నార్కట్‌పల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త

ఎంజియు పరిధిలో నేడు జరుగనున్న డిగ్రీ మూడు మరియు ఐదు సెమిస్టర్ల పరీక్షను వాయిదా వేసినట్లు ఎంజియు సిఓఈ డా॥ఉపేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.వాయిదా వేసిన పరీక్షను డిసెంబర్ 12న నిర్వహిస్తామని తెలిపారు.ఈ నెల 28 నుండి జరుగనున్న డిగ్రీ పరీక్షలు యధాతధంగా జరుగనున్నట్లు ఆయన తెలిపారు.పూర్తి వివరాలకు యునివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని కోరారు.

# వినియోగదారుల రక్షణ చట్టం అమలు చేయాలి

...సంఘం సమన్వయ కమిటీ అధ్యక్షులు ఏ. హిమగిరి



**చండూరు,25నవంబర్,ప్రభాతవార్త:** డబ్బులు చెల్లించి నష్టపోయిన వినియోగదారుడు తానే స్వయంగా వినియోగదారుల వివాదాలు పరిష్కార కమిషన్‌లో ఫిర్యాదు చేసుకునే పరిస్థితులు కల్పించాలని నల్లగొండ జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయకమిటీ అధ్యక్షులు ఏ.హిమగిరి అన్నారు.సోమవారం చండూరులో వార్తతో మాట్లాడుతూ మాతృగర్భంలో ఉన్న శిశువునుండి మట్టిలో కలిసిపోయే శవం వరకు వినియోగదారుడే అని, నేటి సమాజంలో రకరాల మోసాలు ,ఆర్థికంగా నష్ట పరవడం అధికంగా జరుగుతుందని,నష్టపోయిన వినియోగదారులు తనకు జరిగిన నష్టాన్ని ,కష్టాన్ని తిరిగి రాబట్టుకోవడానికి వినియోగదారుల వివాదాలు పరిష్కారం చేస్తుందని, వినియోగదారుల రక్షణ చట్టంలో వేసిన కేసులు 90 రోజుల్లోనే పరిష్కారం చేయాలని స్పష్టంగా చట్టంలో ఉందన్నారు. వినియోగదారుడు తనకు జరిగిన నష్టం ,కష్టం తెలుగులో స్పష్టంగా వ్రాసి కేసులు నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు.నష్టపోయినవారు భయపడకుండా కేసులు నమోదు చేసుకోవాలని,వినియోగదారులకు సంఘం అండదండలు ఉంటాయని,సలహాలు సూచనలకోసం 9440147800 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని అన్నారు. పాత నల్లగొండ జిల్లా పరిధిలోని 59 మండలాలకు నల్లగొండలో ఉన్న వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ఒక్కటే ఉందని, లక్కీస్కీమ్స్, ఇన్సూరెన్స్, పోస్టల్, కొరియర్, అపార్ట్‌మెంట్,గ్యారెంటీ ,వారెంటీ, నాణ్యత లోపం,సేవాలోపంలపై కేసులు నమోదు చేయవచ్చని హిమగిరి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడక ముందు నిత్యావసర వస్తువులు వ్యాపారులు బ్లాక్ చేయడానికి ,అధికంగా నిల్వ చేయడానికి అను మతులు లేవు.వినియోగదారుల వ్యవహారాలను పౌర సరఫరాల శాఖ అధికారులు దాడులు చేసి నిత్యావసర సరుకుల బ్లాక్ మార్కెట్ చేస్తే ,అధిక నిల్వలు ఉంచినట్లయితే కేసులు నమోదు చేసేవారు, దీనితో ధరలు నియంత్రణలో ఉండేది.నేడు ధరల నియంత్రణ కమిటీ లేదని, నిత్యావసర ధరల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో మూడు నెలలకు ఒకసారి వ్యాపారస్తులు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు,అఖిల పక్ష పార్టీల ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలతో జిల్లా జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించేవారన్నారు.మార్కెట్ విధి విధానాలు జరుగుతున్న లోపాలు ,ధరల నియంత్రణ చేయడం జరిగేదని ,గత ప్రభుత్వం సమావేశాలు నిర్వహించడం, కమిటీలు వేయ డాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని, వ్యాపారాలు ఇష్టారాజ్యమే దోపిడీకి కారణమని ఆయన అన్నారు. వ్యాపారులపై తనిఖీలు చేసే అధికారం పౌరసరఫరాల శాఖకు లేకపోవడంతో బ్లాక్ మార్కెట్ పెరిగి ధరల నియంత్రణ లేకుండా పోయాయని ,తిరిగి పునరుద్ధరణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆపదలో ఉన్న పేదవారికి సహాయం చేయాలి

**చండూరు రూరల్,25నవంబర్,ప్రభాతవార్త:**



ప్రతి మనిషి ఉన్నంతలో ఆపదలో ఉన్న పేదవారికి సహాయం చేసేందుకు ముందుకు రావాలని సామాజిక ఉద్యమ నాయకుడు ,సమాచార హక్కు చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కాసాల వెంకట్‌రెడ్డి అన్నారు.ఇటీవల మండల పరిధిలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన దామెర రాజు ప్రమాదబారిన పడగా, అతని వైద్య ఖర్చులకు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని సోమవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం రాజు కుటుంబానికి కాసాల 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారి వెంట పలువురు యువకులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,25నవంబర్,ప్రభాతవార్త:**



చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు యాచారం శ్రీనివాస్‌పై ఇటీవల జరిగిన హత్యాయత్నంలో తీవ్రగాయాలై హైదరాబాద్‌లోని హస్తినాపురం మమత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని సోమవారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పరామర్శించి ,వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ,మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, యాచారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు,తదితరులు ఉన్నారు.

## కొమరంభీమ్ అవార్డు అందుకున్న నాగిళ్ల శంకర్

**చండూరు,25నవంబర్,ప్రభాతవార్త:** డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం 93వ జయంతి ,సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతి పురస్కారాలు-2024 ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో నిర్వహించగా,అభిలాషహెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు డా.ఎస్ సరోజనమ్మ ఆధ్వర్యంలో తెలంగాణ చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్, (కలం:ఐదారి) నాగిళ్ల శంకర్‌ను కొమరం భీమ్ అవార్డును అందజేసి ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞశర్మ,సినీ హీరో నరేన్ తేజ్,ఆర్టిస్ట్ లక్ష్మి,రజనీలు ఘనంగా సన్మానించారు.అవార్డు గ్రహీత శంకర్ మాట్లాడుతూ గుర్తింపునిచ్చి ఇంత గొప్ప అవార్డుకు తనను ఎన్నుకున్న అభిలాష ఫౌండర్ ,చైర్మన్ సరోజనమ్మకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఖాదర్‌పాషా, సతీష్,శివలీల,లక్ష్మిబాయ్,క్రీడాకారిణి ఉపతల్ల సునీత,సింగర్ సునీత,తదితరులు పాల్గొన్నారు.



## వియత్నాం అమ్మాయి.... తెలంగాణ అబ్బాయి ఒకటైన వేళ

**చండూరు,25నవంబర్,ప్రభాతవార్త:**



ఇక్కడ అబ్బాయి,అక్కడ అమ్మాయి ఇష్టపడ్డారు,పెళ్లి చేసుకున్నారు. తెలంగాణ అబ్బాయి, వియత్నాం అమ్మాయి ఇద్దరు ఒకరినొకరు అక్కడ ఇష్టపడి ,ఇక్కడ పెళ్లి చేసుకున్నారు. చండూరు మున్సిపాలిటీకి చెందిన పాంపాటి భాస్కర్ శోభ దంపతుల మొదటి కుమారుడు ఉద్యోగరీత్యా 2017లో వియత్నాం వెళ్లారు.అక్కడ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగం చేస్తూ అక్కడే హోటల్స్ స్థాపించి వ్యాపారాన్ని మొదలు పెట్టారు.ఈ క్రమంలో అక్కడి ప్రభుత్వ ఉద్యోగం యాత్ మినిస్ట్రీ సెక్రటరీగా పని చేస్తున్న అమ్మాయి నీనా పరిచయం కావడం,పరిచయం కాస్త ప్రేమగా మారింది.నీనా అక్కడి ఉద్యోగానికి రాజీనామా చేసి పాంపాటి సందీప్‌తో వివాహానికి ఇండియా రావడం జరిగింది. చండూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సోమవారం వారు రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నారు.




## అభివృద్ధి పనులు ప్రారంభం

**మునుగోడు,25నవంబర్,ప్రభాతవార్త:**



మండలంలోని కొరటికల్ దుబ్బ కాల్వ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కృషితో పిఎంజిఎస్‌వై బ్రిడ్జి 346.00 లక్షల నిధులతో పనులు ప్రారంభం కావడంతో ,ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో దుబ్బకాల్వకు మోక్షం లభించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,కాంగ్రెస్ నాయకులు పందుల బీరప్ప, గ్రామశాఖ అధ్యక్షులు దండు లింగస్వామి,చిలక రాజు,నరసింహ,అరగంటి పాపయ్య, దండు నరసింహ, బొడ్డుపల్లి వెంకట్, యాదయ్య, కొర్రెల్ల యాదగిరి, పాలజి సైదులు,భీమనపల్లి చందు,బొడ్డుపెల్లి నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా మేకల ప్రమోద్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**మునుగోడు,25నవంబర్,ప్రభాతవార్త:**



నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల ప్రమోద్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు,యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించిన అట్టహాసంగా వేడుకలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు.గత ప్రభుత్వంవల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు మెస్ ,కాస్మోటిక్ చార్జీలు పెంచి విద్యార్థులకు అండగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ



**చింతపల్లి,25నవంబర్,ప్రభాతవార్త:** డిసెంబర్ 1న హైద్రాబాద్‌లో జరుగనున్న మాలల సింహగర్జన వాల్ పోస్టర్లను సోమవారం చింతపల్లి మండల పరిధిలోని తీదేడు గ్రామంలోఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల కన్వీనర్ గాదరి జంగయ్య ఆధ్వర్యంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల సింహగర్జనకు మండలంలోని మాలలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ నల్లవెల్లి సంజీవ, మండల్ కోకన్వీనర్ గంటల ఆంజనేయులు, నల్లవెల్లి సైదులు,గంటల మల్లయ్య,గంటల రమనందం,తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాలలో కేటీఆర్ కు ఘన స్వాగతం

చిట్యాల, నవంబర్ 25 ప్రభాతవార్త

మహబూబాద్ లో గిరిజన ధర్నా కార్యక్రమానికి హైదరాబాదు నుంచి చిట్యాల మీదుగా వెళుతున్న బీఆర్ఎస్ పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు చిట్యాలలో జాతీయ రహదారిపై నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘన స్వాగతం పలికారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్ కు ఘన స్వాగతం పలుకగా ఆయన అభివాదం చేశారు. దీంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం సీఎం అంటు నినాదాలు చేశారు. ఆనంతరం కేటీఆర్ తన క్యాన్వాయ్ తో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చెరుకు సుధాకర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి. పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, ఏఎంసీ మాజీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మాజీ జెడ్పీటీసీ శేపూరి రవీందర్, ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య, మండల ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన సత్తయ్య యాదవ్, నాయకులు గోదుమగడ్డ జలందర్ రెడ్డి, జనగాం నర్సింహ్మగౌడ్, ఆర్గూరి శ్రీశైలం, బాలగోని రాజుగౌడ్, ముద్దసాని వెంకటరమణారెడ్డి, కోనేటి ఎల్లయ్య, మర్రి జలంధర్రెడ్డి, రుద్రవరం యాదయ్య,బొక్కామాధవరెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, ఆగు అశోక్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులు మాత్రమే

## : ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

**కేతేపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్ భవన్‌లో సిపిఎం పార్టీ 8వ మండల మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో మూడు సంవత్సరాల కాలంలో పార్టీకి ఎదురైన అవరోధాలు విజయాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైనటువంటి సిపిఐఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ దేశాన్ని ఏలుతున్నప్పటికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై పన్నులు భారాలు మోపుతున్నారు. నిత్యం ప్రజల వెంట ఉండి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేది ఒక కమ్యూనిస్టులు మాత్రమే అని అన్నారు. అనంతరం సిపిఎ ం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్ళుగా కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నది. అందుకే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అన్నారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల సీనియర్ నాయకులు బోళ్ళ నరసింహారెడ్డి (మాజీ సర్పంచ్) పాల్గొని ప్రసంగించారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు, సిపిఐఎం పార్టీ కేతేపల్లి మండల కార్యదర్శి చింతపల్లి లూర్దుమారయ్య, లక్కపాక రాజు, ఏళ్ల అశోక్‌రెడ్డి, (మాజీ సర్పంచ్) రైతుసంఘం నాయకులు కోట లింగయ్య, గుండగాని భాగ్యమ్మ, కూకుట్ల శోభన్, అల్లి ప్రభాకర్ పాల్వాయి కేశవులు బండమీది అంజయ్య, సుంకరి సత్తయ్య, చెరుకు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

## మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి



**చిట్యాల రూరల్, నవంబర్ 25, ప్రభాతవార్త :** మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం నల్లగొండ జిల్లా 21వ మహాసభలను విజయవంతం చేయాలని ఆపార్టీ చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర రాక చేసిన అప్పులను తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అర్హులైన రైతు లందరికీ పూర్తిస్థాయిలో రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాల్లో వేయాలని, రైతులకు బీమా పథకం వర్తింప జేయాలని, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, మహిళలకు రూ.2,500 చెల్లించాలని, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కార్పొరేషన్ లకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా సమగ్రాభివృద్ధికి, ప్రజా సంక్షేమం, అభివృద్ధితోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఎం నిరంతరం ఉద్యమిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఆరూరి శ్రీనివాస్, కోనేటి రాములు, గ్రామశాఖ కార్యదర్శి ఈరమల్ల వెంకటేశం, నాయకులు రూపని ఇద్దయ్య, శిరస్సు హనుమయ్య, రుద్రారపు భిక్షం, బొడ్డు నరసింహ, చిలివేరు పరమేష్, మామిడి ఇంద్రమ్మ, మామిళ్ల వెంకటయ్య పాల్గొన్నారు.

# జాల ముకుందంను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల

నార్కట్‌పల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన జాల ముకుందం తల్లి జాల పార్వతమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం సోమవారం ఆమె మృతి పట్ల సంతాపం తెలిపారు. అంతిమ యాత్రలో పాల్గొని నివాళులు అర్పించి ముకుందంకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కలిగించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్, తొండ్లాయి మాజీ సర్పంచ్ బింగి కొండయ్య, వీరన్న యువ సేన అధ్యక్షుడు మాదాసు నరసింహ, జక్క మురళి, ఉయ్యాల శ్రవణ్, ప్రముఖ గాయకుడు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# మనసే మనసారా కార్యక్రమంలో భాగంగా సారె సమర్పించిన దేవాలయ చైర్మన్ యోగనందం

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 25



నకిరేకల్ పట్టణంలోని ముత్యాలమ్మ దేవి దేవాలయంలో సహస్ర దుర్గ మన అమ్మ మనసారే మనసారా కార్యక్రమంలో భాగంగా సోమవారం అమ్మవారికి రావిరాల కవిత అశోక్ ఆధ్వర్యంలో సారె సమర్పించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ గంగాధర యోగానందం మాట్లాడుతూ ప్రతి ఆదివారం, గురువారం ముత్యాలమ్మ తల్లి దర్శనం ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకొని అమ్మవారికి దయకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనక దుర్గ దేవాలయ చైర్మన్ బ్రహ్మదేవర పద్మ కృష్ణమూర్తి, కమిటీ అధ్యక్షురాలు రావిరాల కవిత, ప్రధాన కార్యదర్శి చెల్లరమ, కోశాధికారి మూడు దుర్గ వెంకటలక్ష్మి, గర్రె రూప్సీ, వందాల వసంత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

చిట్యాల, నవంబర్ 25 ప్రభాతవార్త



పట్టణంలోని గ్రీన్ గ్రోవ్ స్కూల్ కు చెందిన పలువురు విద్యార్థులు ఈ నెల 21న నల్లగొండలో మేకల అభినవ్ క్రీడా మైదానంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి హాకీ పోటీలలో అండర్ 14 విభాగంలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్లు స్కూల్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, పీఈటి గంగాపురం రాము సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయిన రాధారపు జెస్సి, భవ్యశ్రీ, తన్విశ్రీ, షేక్ సోను సోహెల్ లతో పాటు స్టాంట్ బై క్రీడాకారులుగా ఆగు దివ్యభానులు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 28, 29, 30వ తేదిలలో హుజూరాబాద్లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా చింతపల్లి లూర్దు మారయ్య



**కేతేపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల కేంద్రంలోని నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి భవన్‌లో జరిగిన పార్టీ ఎనిమిదవ మండల మహాసభకు హాజరైనటువంటి ప్రతినిధులు మూడోసారి చింతపల్లి లూర్దు మారయ్యను మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ ఎన్నికలను సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల సమక్షంలో మండల కార్యదర్శితో పాటు నూతన మండల కమిటిగా 15మందిని మండల కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు. మండల కమిటి సభ్యులుగా బొజ్జ చిన్నవెంకులు, లకపాక రాజు, ఏళ్ల అశోక్‌రెడ్డి, కోట లింగయ్య, శ్రీను, చౌగోని నాగయ్య, చెరుకు సత్తయ్య, గుండగాని భాగ్యమ్మ, కర్ర బాలయ్య, కూకుట్ల శోభన్, వీరబోయిన చౌడయ్య ఊరు ఎల్లయ్య, గోలి ఎల్లయ్య, వంగూరి వెంకన్న, వారిని కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు.

# అభివృద్ధికి నోచుకోని దేవరకొండ మున్సిపాలిటీ

**ప్రభుత్వాలు మారినా అధికారులు మారి నా ప్రజల బతుకులు మాత్రం మారలేదు**
**నేటికీ ఫుట్ పాత్ ల సమస్య బావిలో కప్పలా ఉండిపోయింది**
**ఆదాయం వస్తున్నా అరకొర వసతులతో కొట్టుమిట్టు లాడుతుంది**
**సమస్యలకు నిలయాలు పలు కాలనీలు**
**అధికారులలో సరైన చిత్తశుద్ధి లేకపోవడంతో లక్ష్యం గాడి తప్పుతుంది**

*దేవరకొండ నవంబర్ 24 ప్రభాతవార్త*



దేవరకొండ మున్సిపాలిటీ పరిస్థితి అధ్వానంగా తయారయింది, గ్రామ, నగర పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా హోదా పెరిగిన సమస్యలు మాత్రం వెంటాడుతూనే ఉన్నాయి, ఆశించిన మేరకు పట్టణ పారిశుద్ధం విషయంలో వెనుకబడి పోగా దానికి తగిన పురోగతి కనిపించకపోవడంతో పట్టణ ప్రజలు అవస్థలు పడాల్సిన పరిస్థితి ఉంది, ఏ ప్రభుత్వం వచ్చినా ఎందరు అధికారులు మారిన దేవరకొండ పట్టణ ప్రజల బతుకులు మాత్రం మారడం లేదు, జాతీయ రహదారికి విస్తరణలో భాగంగా రహదారికి ఇరువైపులా పాదాచారుల కోసం అధికారులు ఫుట్ పాత్ లు నిర్మించారు, నేడు పట్టణంలోని చిన్న, పెద్ద దుకాణ యజమానులు వారి వ్యాపారాల కోసం ఫుట్ పాత్ లను అక్రమించుకున్నారు, ఫుట్ పాత్ లను వారు వ్యాపారానికై ఆక్రమించుకోవడంతో పాదాచారులు నడవలేని దుస్థితి నెలకొంది, నేటికీ ఈ ఫుట్ పాత్ సమస్య బావిలో కప్పలా ఉండి పోయింది, గతంలో గ్రామ, నగర పంచాయతీగా ఉన్న దేవరకొండ,అనంతరం 2018 సంవత్సరం లో మున్సిపాలిటీగా మారింది, ప్రస్తుతం మున్సిపాలిటీ విస్తీర్ణం 26.27 శీ శీ కి .మీ, 20వార్డులు, నివాస గృహాలు 8489 , పట్టణ జనాభా 36245, ఓటర్లు 21590 వేలకు పై ఉన్నాయి, ఆస్తి పన్ను, నీటి పన్ను, లే అవుట్ ఫీజు, భవన నిర్మాణ అనుమతుల ఫీజు, మంచినీటి నల్ల కనెక్షన్ ఫీజు మొదలగు వివిధ రకాల పన్నులు మున్సిపాలిటీకి ప్రజలు కట్టాలి, ప్రతి సంవత్సరానికి దేవరకొండ పట్టణ ప్రజలు పన్నులు రూపంలో సుమారు 3 కోట్లు కడతారు, అధిక మొత్తంలో ఆదాయం వస్తున్నా నేటికీ పట్టణ ప్రజలు మాత్రం మున్సిపాలిటీ అందించే అరకొర వసతులతో కొట్టుమిట్టులాడుతున్నారు, పలు కాలనీలా రోడ్లు మాత్రం అధ్వానంగా ఉండడంతో నడవడానికి ప్రజలు, స్కూల్ విద్యార్థులు, వృద్ధులు, వాహనదారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, కొన్ని కాలనీలలో మరి బురదలో నడవక తప్పదు, మిషన్ భగీరథ పేరుతో కాలనీలలో రోడ్లను తవ్వి అసంపూర్తిగా పూడ్చడం ద్వారా దుమ్ము ,ధూళి రావడమే గాక, అదే క్రమంలో చినుకు పడితే చాలు రోడ్డు, కాలనీ అనే తేడా లేకుండా చిత్తడిగా మారు తున్నాయి, ప్రస్తుతం మున్సి పాలిటీ అభివృద్ధి మాత్రం ఘోరంగా మారింది, పలు కాలనీలలో సీసీ రోడ్లు, లైట్లు లేవు, గుంతల రోడ్లతో ప్రజలు ప్రతిరోజు భయపడుతున్నారు, అధికారులలో సరైన చిత్తశుద్ధి లేకపోవడంతో లక్ష్యం గాడి తప్పుతుందని పట్టణ ప్రజలు వాపోతున్నారు, వేలకు వేలు వేతనాలు తీసుకుంటూ ప్రజలకు మాత్రం న్యాయం చేయలేకపోతున్నారు, పన్నుల రూపంలో ప్రజలను ముక్కుపిండి వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ వారికి సమయానికి సేవలందించ లేకపోతున్నారని విమర్శలు నేటికీ ప్రజల నుండి వెల్లువెత్తుతున్నాయి, ప్రభుత్వ కార్యాలయలలో మొత్తం ఇదే తంతు నడుస్తుంది, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి దేవరకొండ పట్టణంలో ఉన్న వివిధ ప్రభుత్వ కార్యాలయాల పనితీరును పర్యవేక్షించి ప్రజలకు న్యాయం చేయాలని పలువురు మేధావులు కోరుతున్నారు,

## బాలికలకు శానిటరీ పాడ్స్ పంపిణీ

*నల్గొండ నవంబర్ 24 ప్రభాతవార్త*

అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నల్గొండ నీలగిరి ఆధ్వర్యంలో సోమవారం పట్టణం లోని రాష్ట్రపతి రోడ్ లోని గవర్నమెంట్ బాలికల జూనియర్ కళాశాల, గవర్నమెంట్ బాలికల పాఠశాల, బోయవాడ, గవర్నమెంట్ బాలికల ప్రైమరీ స్కూల్, హై స్కూల్, మాన్ ఫోర్ట్ సెంట్ ఆల్ఫోన్సస్ స్కూల్లోని బాలికలకు దాదాపు 30 వేల రూపాయల విలువగల శానిటరీ పాడ్స్ అందజేశారు. సందర్భంగా అధ్యక్షురాలు డాక్టర్ అనితరాణి మాట్లాడుతూ తాము చేస్తున్నటువంటి అనేక సేవా కార్యక్రమంలో భాగంగా స్కూళ్లలో, కాలేజీల్లో, ముఖ్యంగా పేదరికం నుంచి వచ్చినటువంటి బాలికలు ఎదుర్కొనే సమస్యలకు అవగాహన కల్పించి కొంత సహాయం చేయాలన్న ఉద్దేశంతో ఈ యొక్క శానిటరీ పాడ్స్ అందించడం జరిగిందని చెప్పారు. వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ బాలికలు యవ్వన దశలో ముఖ్యంగా పీరియడ్స్ దశలో తగు జాగ్రత్తలు తీసుకొని, శానిటరీ పాడ్స్ ని ఎప్పటికప్పుడు మార్చుకుంటూ, తమ శరీరంలో రక్త శాతాన్ని పెంచే డైట్ ఆకుకూరలు, కూరగాయలు,పాలు,గుడ్డు తీసుకోవాలని తెలిపారు . స్త్రీలలో వచ్చే గర్భకోశానికి సంబంధించిన వ్యాధుల గురించి వాటి వ్యాక్సిన్ గురించి కూడా బాలికలకు వివరించారు. ఐఎంఏ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్



పుల్లారావు మాట్లాడుతూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రపంచం లోనే ఒక పెద్ద సంస్థ అని, సమాజంలో ఉన్నటువంటి రుగ్మతల గురించి ఎప్పటికప్పుడు అవగాహన పరుచుకొని ప్రజలకు అందించే విధంగా అటు గవర్నమెంట్ ఇటు ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో పనిచేస్తుంటుందని పేర్కొన్నారు. పల్లెకు పోదాం పదండి పదండి అనే క్రమ అనే కార్యక్రమం తీసుకొని పల్లెటూర్లను దత్తత తీసుకొని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వ హించడం పారిశుధ్య లోపం, ఆరోగ్యం అక్షరాభ్యాసత, తదితర అంశాలలో గ్రామస్తులకు తెలియజేయడం, చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధారాణి, పెంటయ్య, కిరణ్, సుజాత,హేమమాలిని, ఆనంద్, అనిత టీచర్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మథర్ వార్కాంటిన్ 137 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

*దేవరకొండ, ప్రభాతవార్త, నవంబర్ 25;*



పట్టణ పరిధిలోని మిషన్ కాంపౌండ్ లో సోమవారం యంబి హై స్కూల్ అలుమిని కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మథర్ వార్కాంటిన్ 137వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దంపతులు పాల్గొని చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మథర్ వార్కాంటిన్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ...కంకణాల వెంకట్‌రెడ్డి

**చింతపల్లి,25నవంబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం గడియ గౌరారం బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య తల్లి జక్కుల జంగమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని సోమవారం మృతురాలి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంగమ్మ మృతి బాధాకరమని,ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉజ్జయిని విద్యాసాగర్‌రావు,సిమర్ల కృష్ణ యాదవ్,జక్కుల సత్తయ్య,జక్కుల కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.



# నల్లగొండ




## తహసిల్దారులు రెవెన్యూ అంశాలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 25 సోమవారం ఆమె తన చాంబర్లో తహసిల్దార్లతో రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ భూముల గుర్తింపు, వాటి పరిరక్షణ, కోర్టు కేసులు, ముఖ్యమైన అంశాలపై సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వ భూముల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు.అవసరమైతే సిసి ఎల్ ఏ కార్యాలయ సలహా తీసుకున్న తర్వాతే పరిష్కారం చేపట్టాలని సూచించారు. ఎక్కడైనా సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, తహసిల్దార్ లు హాజరయ్యారు

## గిరిజనుల అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

*దేవరకొండ, ప్రభాత వార్త, నవంబర్ 25:*



గిరిజన తండాల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. ధర్తి ఆబ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని మైనంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. గిరిజన ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనే ధర్తి ఆబ పథకం ఉద్దేశమన్నారు. ఈ పథకాన్ని మైనంపల్లి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి కొర్ర గౌతమి రామ్ సింగ్ నాయక్, సీత్య నాయక్ , కొర్ర పాండు, ముచ్చర్ల అంజయ్య, వెంకటయ్య, సేవ్య, రమేష్, ఏటి డబ్ల్యూ ఓ శ్రీనివాస్, సూపర్వైజర్ డివి నాయక్, ఎంపీడీవో డానియల్, తాసిల్దార్ సంతోష్ కిరణ్, మండల సమాఖ్య ఏపిఎం జయప్రసాద్, ఏవో రవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ డి ఈ లింగారెడ్డి, ఏఈ శంకర్, పంచాయతీ సెక్రెటరీ లు స్వామిన్, సరిత, స్వాతి, అంగన్వాడి ఆయాలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,



## మండల కేంద్రంలోని పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ :హనుమంత రావు

*ప్రభాతవార్త బొమ్మలరామారం నవంబర్ 25*

బొమ్మలరామారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాలను యాదాద్రి భువనగురి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేసారు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండగా ప్రత్యేక తరగతులకు కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు గణితంలో పాఠాలు మెలుకువల తో పాటు గణితం లో ఫార్ములా లు విద్యార్థులకు నేర్పించారు విద్యార్థిని నవ్య మరియు సాయి హర్షిత్ ని జిల్లా కలెక్టర్ అభినందించారు. గణితం లో విద్యార్థులు ఫార్ములాలు గుర్తుపెట్టుకోవాలని గణితం లో ఫార్ములాలు గుర్తుంటే పరీక్షల్లో మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు సూచనలు చేశారు. విద్యార్థులు శ్రద్ధ పెట్టి చదువుకుంటే జీవితంలో ఉన్నతమైన స్థానంలో ఉంటారని, తల్లిదండ్రులకు తోపాటు తమ స్కూలుకు గ్రామానికి మంచి పేరు తెస్తారన్నారు విద్యార్థులు చదువుల పట్ల నిర్లక్ష్యంగా ఉండొద్దని మంచిగా చదువుకుంటే ఉన్నత శిఖరాలతో పాటు మంచి కీర్తన గడిస్తారని సూచించారు అనంతరం మండల అభివృద్ధి కార్యాలయంలో డాటా నమోదు ఎలా జరుగుతుందో తెలుసుకున్నారు ఈ కార్యక్రమం ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంపీడీవో రాజా తివిక్రమ్ తో పాటు హై స్కూల్ ఉపాధ్యాయులు మండల అధికారులు పాల్గొన్నారు.





## సమగ్ర సర్వే డేటాలో తప్పులు ఎంట్రీ చేస్తే సహించేది లేదు:కలెక్టర్ హనుమంతు రావు

*భువనగిరి రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త:*

సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా,ఉపాధి,కులగణన, సమగ్ర సర్వే ఆన్ లైన్ డేటా ఎంట్రీ ని ఎలాంటి తప్పులు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేయాలని, తప్పులు ఎంట్రీ చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని, డేటా ఆపరేటర్లు తప్పులు ఎంట్రీ చేస్తే పూర్తిగా వారే బాధ్యత వహించవలసి వస్తుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు హెచ్చరించారు.సోమవారం భువనగిరి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించి మాట్లాడుతూ డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని,సర్వే డేటా ఎంట్రీ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్లైన్ లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి జవాబుదారీగా సేవలు అందించాలని,భువనగిరి ఎంపీడీఓ కార్యాలయంలో సర్వే కు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసిన పత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లో పరిశీలించారు. జాగ్రత్తగా భద్రపరచిన విధానాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎంపీడీవోను అభినందించారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మాలలు చైతన్యం కావాలి: బీరం సతీష్ కుమార్

*బీబీనగర్ నవంబర్ 25, ప్రభాతవార్త:*

రాష్ట్రంలోని మాలలు చైతన్యం లేకపోవడం వలన రాజకీయ పార్టీలు గుర్తించడం లేదని, మాలలు అందరు చైతన్యవంతులు కావాలని జై భీమ్ ప్రజాసేవ రాష్ట్ర అధ్యక్షులు బీరం సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో జై భీమ్ ప్రజాసేవ ఆధ్వర్యంలో డిసెంబర్ 1న హైదరాబాద్ లో జరిగే మాలల మహా సింహగర్జన గోడ పత్రికలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల సత్తా చూపడం కోసం ప్రతి ఒక్కరు జాగో మాల చలోపేరేడ్ గ్రౌండ్ సభను పెద్దఎత్తున విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలున్నప్పటికీ రాజకీయ పార్టీలు మాలలకు సరి అయిన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. గత నెల రోజులుగా అన్ని జిల్లాలలో మాలల ఆత్మగౌరవ సభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మాలల జాతి కోసం భారత రాజ్యాంగ రక్షణ కోసం పనిచేయకపోతే భవిష్యత్ తరాలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. హైదరాబాద్ సభకు లక్షలాది మంది తరలివచ్చి నగరాన్ని దిగ్బంధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ప్రజాసేవ నాయకులు బీరం చంద్రశేఖర్, శ్రీను, ఆకుల భాస్కర్, ఆకుల సత్యనారాయణ, బీరం సందీప్ కుమార్, సంతోష్, ఆకుల శ్రావణ్, రాజు, బీరం నర్సింగరావు, జవాజి అశోక్, బీరం రాందాస్, యాదగిరి, సాయి కృష్ణ, శివుడు, లింగం, బద్దం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి
### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి,నవంబర్ 25 ప్రభాత వార్త:*

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా త్వరిత గతిన పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిర ంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 30 దరఖాస్తులను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 17, జిల్లా పంచాయతీ అధికారి 2, జిల్లా ఎంప్లాయిమెంట్ 2, జిల్లా గ్రామీణ అభివృద్ధి 2 డి ఇ ఇ హౌసింగ్,చేనేత వ్యవసాయ శాఖ, పోలీస్, జిల్లా కో ఆపరేటివ్,ఇఇ వాటర్ వర్క్స్ , వైద్య ఆరోగ్య నుండి ఒక్కొక్కటి చొప్పున స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్ ప్రసాద్ ,జిల్లా పరిధిలోని వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.






## డేటా ఎంట్రీ వివరాలను పకడ్బందీగా నిర్వహించాలి
### రవిచం ద్రకుటుంబ సర్వే రాష్ట్ర పరిశీలకులు

*భువనగిరి నవంబర్ 24 ప్రభాతవార్త:*

ఆన్ లైన్ లో చేస్తున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైనదని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూడాలని రాష్ట్ర పరిశీలకులు రవి చంద్ర సంబంధిత అధికారులను ఆదేశించారు. తొలుత యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు



ను రాష్ట్ర కుటుంబ సర్వే పరిశీలకులు రవిచంద్ర కలిశారు.కలెక్టర్ సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం భువనగిరి లోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం, సిద్ధార్థ ఐ టి ఐ, భువనగిరి మున్సిపల్ కార్యాలయంతో పాటు బీబీ నగర్ లో బిర్లా ఓపెన్ మైండ్స్ స్కూల్ లో ఏర్పాటు చేసిన ఆన్ లైన్ లో చేస్తున్న సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియ తీరును ను పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ మాట్లాడుతూ డేటా ఏంట్రీ వేగవంతంగా పక్కాగా సాగేందుకు సిబ్బంది కి పలు సూచనలు చేశారు. సర్వే ఆన్ లైన్ నమోదు ప్రక్రియను ప్రతి ఒక్కరూ ఛాలెంజ్ గా తీసుకోని సకాలంలో పూర్తి చేసి విజయవంతం చేయాలన్నారు. హౌస్ లిస్టింగ్ ప్రకారం ప్రతి కుటుంబం నుండి సేకరించి న వివరాలను తప్పులు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను ఆన్ లైన్ ఏంట్రీ నమోదు చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా ప్రణాళికా అధికారి శామ్యూల్, ఎన్యుమరేటర్లు,డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సంబంధిత అధికారులు తదితరులుపాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన గాదరి కిషోర్ కుమార్.

*మోత్కూర్, నవంబర్ 25 ప్రభాతవార్త.*

మోత్కూరు మండలం ముషిపట్ల గ్రామ శాఖ బి ఆర్ఎస్ అధ్యక్షుడు నేర్ల కంటి మచ్చ గిరి తండ్రి నెర్ల కంటి సత్తయ్య ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నేపూరి ధర్మేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులుపొన్నె బోయిన రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్,మాజీ ఎంపిటిసి బుశిపాక లక్ష్మీ మారయ్య, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు కొండ సోమలు ,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్, దాసరి తిరుమలేష్ ,గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, మారేపెల్లి చంద్రయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నె బోయిన మచ్చగిరి, కొంపెల్లి అంజయ్య, బద్దం సంజీవరెడ్డి, మెరుగు యాదగిరి, బుశిపాక గణేష్ ,గనగాని నరసింహ నేర్లకంటి శ్రీనివాస్ బుశిపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## వికలాంగుల ధర్నాను విజయవంతం చేయాలి

### -రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మదఖాన్

మిర్యాలగూడ, నవంబర్ 25 (ప్రభాతవార్త)

ఈనెల 26న హైదరాబాద్‌లో చేయూత పెన్షన్ల పెంపు కోసం ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్న వికలాంగుల ధర్నాకు మిర్యాలగూడ నుండి భారీ సంఖ్యలో తరలి రావాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి అహ్మద్‌ఖాన్ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఛలో హైదరాబాద్ చేయూత పెన్షన్‌దారుల మహాధర్నా పోస్టర్‌ను బహుజన సమాజ్‌పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు పుట్టల దినేష్,ఎస్‌కె గాలిబ్, తాళ్లపల్లి సురేష్, మహిళా అధ్యక్షురాలు చైతన్యరెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ దివ్యాంగులపెన్షన్ రూ.4016 నుండి 6వేలకు పెంచాలని, వికలాంగులకు పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు 5శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని,ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్ 3 శాతం నుండి 4శాతం చేయాలన్నారు. ఈ మహా



ధర్నాకు ముఖ్యఅతిధులుగా గౌరవ మంద కృష్ణమాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, జాతీయ కోర్‌కమిటి చైర్మన్‌ఎల్.గోపాల్‌రావు, జాతీయ అధ్యక్షురాలు సుజాతసూర్యవంశీ, జాతీయ కోర్‌కమిటి వైస్‌చైర్మన్లు అందె రాంబాబు, పెద్దపల్లి సత్యనారాయణ, జాతీయమహిళా అధ్యక్షురాలు సామినేని భవానిచౌదరి, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు వంతంగి మంగమ్మలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శనం సైదులు, మేక నాగరాజు, మదన్‌నాయక్, వాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

### -మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలునాయక్

మిర్యాలగూడ, నవంబర్ 25 (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలు ప్రభుత్వ నిబంధన మేరకు సక్రమమైన మెనూ పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మిర్యాలగూడ మండల విద్యాధికారి లావూరి బాలునాయక్ అన్నారు. సోమవారంస్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలు చేసిన అయన విద్యార్థులకు నాణ్యమైన పదార్థాలతో మధ్యాహ్న భోజనాన్ని అందించాలని, అందుకు అవసరమైనక్వాలిటి సరుకులను వినియోగించాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక నిధులు కేటాయించి వంటగది, పరిసరాల పరిశుభ్రతతో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చూడాలన్నారు. అనంతరం విద్యార్థినిలకు ప్రభుత్వం అందించిన షూస్ విద్యార్థినిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలువిజయకుమారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం

త్రిపురారం. ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని రామాలయం వీధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ దత్తాత్రేయ మందిరంలోదత్తాత్రేయ స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినశ్రీ దత్తాత్రేయ స్వామి, శ్రీ వినాయక స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరిగింది. ఈ కార్యక్రమానికి నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి హాజరైప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 23 నుండి 25 వరకు మహబూబ్ నగర్ జిల్లా మండ్రవెల్లికి చెందిన శ్రీకృష్ణ గురుస్వామి అనంతమ్మల పర్యవేక్షణలో నిర్వహించే ఈ క్రతువులో భాగంగా సోమ వారం అంకురార్పణ, ఏక నామ భజన కార్యక్రమం, గణపతి పూజ, కుంభ మండలారాధన , శ్రీ మహా రుద్రయాగం , యంత్ర స్థాపన , , విగ్రహ ప్రతిష్టాపన, మహా కుంభ ప్రోక్షణ , దుష్ట కుంభ బలి, మహా దారిశ్వరం, తీర్థ ప్రసాదాల వినియోగం తదితర కార్యక్రమంలతో అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా గ్రామ పురోహితులు శ్రీ మాన్ జీడి కంటి నరేంద్ర చార్యుల ఆధ్వర్యంలో నిర్వహించి నట్లు నిర్వాహకులు రాయవరపు రామ్మూర్తి మేదారం



వెంకయ్యలు తెలిపారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి అనుముల శ్రీనివాస్ రెడ్డి పాటు, తాజా మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ బు సిరెడ్డి శ్రీనివాసరెడ్డి, భరత్ రెడ్డి, అనంతరెడ్డి,వెంకటరె డ్డి, కర్ర జానకిరామ్ రెడ్డి, దేవి ఉ కాసకులు ఎల్లయ్య స్వామిలతో పాటు పాలువూరు మాలాధారణ స్వాములు భక్తులు సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

కుటుంబం పట్ల మంచి అభిప్రాయం, ఉన్నత విలువలు నేర్చుకొని బాధ్యతాయుతమైన గొప్ప పౌరులుగా ఎదగాలంటే విద్యార్థి దశలోనే వ్యక్తిత్వ వికాసం, సంస్కార విద్య అలవర్చుకోవాలని విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపకులు శ్రీనివాస్ చౌదరి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యాభ్యాసన స్థాయి పెరుగుతున్న కొద్దీ వ్యక్తిత్వ వికాసాన్ని మెరుగుపరచుకోవడంతోపాటు, సంస్కార విద్యను నేర్చుకోవాలని, తాను ఆచరిస్తున్న విలువలు, సమాజం పట్ల నిర్వహిస్తున్న బాధ్యతలు, సేవా భావాన్ని అందరికీ వివరించాలన్నారు. యోగా, ధ్యానం ఆచరించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలన్నారు. ప్రధానోపాధ్యాయులు రవికుమార్ యాదవ్, ఉపాధ్యాయులు వీరారెడ్డి, శీనయ్య, పులిజాల విష్ణు కుమార్, వెంకట్,దానవత్ సైదా నాయక్, నర్సయ్య, పద్మావతి, ఏడుకొండలు, సరోజ తదితరులున్నారు.



## ధాన్యం కొనుగోలులో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

హుజూర్‌నగర్ రూరల్, నవంబరు 25, (ప్రభాతవార్త):

ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో నాణ్యతాప్రమాణాలు పాటించాలని ఏఈవో అన్నపూర్ణ సూచించారు. సోమవారం మండలంలోని బూరుగడ్డ పిఏసియస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్యాడి ప్రొక్యూర్మెంట్ ఇంచార్జీ , కోపరేటివ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సంధ్యారాణి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతు తీసుకు వచ్చిన ధాన్యం లో తాలు ఉంటే ధాన్యం తూర్పార పట్టాలని ,తేమశాతాన్ని గురించాలని న్నారు.17 శాతం కంటే తేమ ఎక్కువగా ఉంటే కల్లంలో ధాన్యాన్ని ఆరబెట్టించి తేమ శాతం తగ్గిన తరువాత కొనుగోలు చేయాలన్నారు.. ప్రభుత్వం విధించిన నిబంధనల మేరకే ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిఈవో కీర్తి వెంకటేశ్వర్లు ,రైతులు పాల్గొన్నారు



మిర్యాలగూడ వార్త

## నేడు బిఆర్ఎస్ సన్నాహక సమావేశం

### మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 25 (ప్రభాతవార్త)



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు ఈనెల 29న జరిగే దీక్షా దివస్ విజయవంతం చేయాలని కోరుతూ నల్లగొండలో ఈనెల 26న సన్నాహక సమావేశాన్ని ఏర్పాట్లు చేసినట్లు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సోమవారం తెలిపారు. నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగే సమావేశానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ..నేడు కార్మికుల నిరసన

మిర్యాలగూడ, నవంబర్ 25 (ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న అన్ని పట్టణ మండల కేంద్రాల్లోనిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు సిఐటియూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులువీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం స్థానికంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులహక్కులను కాలరాస్తుందని, 29న కార్మిక చట్టాలను రద్దు చేసి 4లేబర్ కోడ్‌లను తీసుకావాలని ప్రయత్నిస్తుందని, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్‌వ్యక్తులకు అప్పజెప్పి ప్రజల సంపదను దోచుకుంటుందన్నారు. కేంద్ర కమిటీ పిలుపు మేరకు అన్ని సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్నిచేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండల పట్టణ కేంద్రాల్లో నిరసనలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి, టిఎన్‌టియుసి జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, చాంద్‌పాషా, అయా సంఘాల నాయకులు టి.రామ్మూర్తి, ఎండి సయీద్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

మఠంపల్లి. నవంబర్ 25 (ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు సోమవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. .

# గ్రామీణకళ కోలాటం నేర్చుకోవడం అభినందనీయం

నూతనకల్.. నవంబర్ 25 ప్రభాతవార్త..

గ్రామీణ ప్రాంతాల్లో అంతరించిపోతున్న కోలాట కళలు మహిళలు నేర్చుకోవడం అభినందనీయమని డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బక్క హేమ్లా తండా గ్రామపంచాయతీ ఆవాసం మాన్సింగ్ తండా కు చెందిన మహిళలకు తన సొంత ఖర్చులతో కోలాట కళ ను నేర్పించారు.శ్రీ ఆంజనేయ సొసైటి సభ్యులతో కలసి మహిళలకు కోలాట సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో అంతరించిపోతున్న కళలను నేటితరం నేర్చుకుని భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రోజంతా వ్యవసాయ పనుల్లో నిమగ్నమై సాయంత్రం గ్రామంలో కోలాటం, నృత్యాలు, భజనలు చేయడంతో పండుగ వాతావరణం నెలకొంటుందన్నారు. గ్రామాల్లో జరిగే



పండుగలకు కోలాట నృత్యాతోనే కోలాహాలం సంతరించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్షుడు పి బాలు, కార్యదర్శి పి నాగు, సభ్యులు దామోదర్ నాయక్, బల్సింగ్, నరేష్, నాగు, శ్రీకాంత్, జలెందర్, రమేష్, మోహన్, కోలాట బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య.కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలోనే తగిన గుర్తింపు

తుంగతుర్తి నవంబర్ 25. ప్రభాతవార్త

సామాన్య కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలోనే సముచిత స్థానం లభిస్తుందని అందుకు తానే ఒక ఉదాహరణ అని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీలోనే న్యాయం జరుగుతుందని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో నే సామాన్య కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశానని అన్నారు. తాను పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా తనకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే మందుల సామేలు కు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఉత్తంకుమార్ రెడ్డి. మాజీ మంత్రి దామోదర్ రెడ్డి.



ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి. చెవిటి వెంకన్న. తిరుమల ప్రగడ కిషన్ రావు. గుడిపాటి నరసయ్య. గుడిపాటి సైదులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు అనుక్. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు. నాయకులు శంకర్. అనిల్ కాస్ట్రో. ఆనంద్. పోలేపాక అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

మోతె...నవంబర్ 25, ప్రభాతవార్త.

.సూర్యాపేట జిల్లా కేంద్రం లో ఈనెల 29 నుండి మూడు రోజుల పాటు జరిగే మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరికొండ, రాఘవాపురం ఎక్స్ రోడ్డు గ్రామాలలో సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఇంటింటా సిపిఎం పేరుతో ప్రజల నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరాటాలు లేనిదే పాలక పక్షాలు తమ ఇష్టానుసారంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలనా కొనసాగిస్తాయని, ప్రజా వ్యతిరేక విధానాలను నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటిలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన వరి ,పత్తి ని వెంటనే కొనుగోలు చేసి డబ్బులు రైతులు ఖాతాలో వేయాలని అన్నారు సి సి ఐ



ద్వారా పత్తిని కొనుగోలు వేగవంతం చేసి పత్తి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య, కాంపాటి శ్రీను, చర్లపల్లి మల్లయ్య, పిడమర్తిఅశోక్,బానోతులచ్చిరాం,బోడపట్ల హుస్సేన్, బానోతు వెంకన్న,రాములమ్మ,మల్లమ్మ,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దాయం రాజిరెడ్డి పోరాటం మరవలేనిది

### దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రెడ్డి

తుంగతుర్తి. నవంబర్ 25. ప్రభాతవార్త

వెంపటి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు దాయం రాజిరెడ్డి 46వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘ నంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో రాజిరెడ్డి పాత్ర మరువలేనిదని నిజాం నిరంకుశ పాలనను అంతమందించడంలో వారిని తరిమికొట్టడంలో రాజిరెడ్డి కీలక పాత్ర వహించి దళా కమాండర్ గా దళాలు నడిపించిన మహాయోధుడని అన్నారు . ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్



సెక్రటరీ న్యాయవాది గూగులోత్ రాజారామ్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింత కుంట్ల వెంకన్న సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోట రామస్వామి నాయకులు మల్లేశం నేత భాషబోయిన వెంకన్న ఐతరాజు అంజయ్య జాజుగల్ల చంద్రయ్య శ్రీమన్నాధం తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఓటర్ జాబితాపై అఖిలపక్ష సమావేశం

నేరేడుచర్ల, నవంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 26న ఓటరు జాబితా తాయారీ, నవీకరణ పై రాజకీయా పార్టీ నాయకులతో అఖిల పక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు 2024లో బాగంగా వార్డుల వారిగా ఓటరు జాబితాపై మధ్యాహ్నం 3 .30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి అందరూ సకాలంలో హాజరై ఏమైన అభ్యంతరాలు వుంటే తెలపాలని కోరారు.

## ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలి

తాసిల్దార్ సంఘమిమ్రోతె..నవంబర్25, ప్రభాతవార్త..

. ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని తహసిల్దార్ సంఘమిత్ర అన్నారు. సోమవారం మండల పరిధిలోని విబలాపురం గ్రామంలో ఐకెపి కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రాలకు రైతులు నాణ్యమైన వడ్లు తెచ్చి మద్దతు ధర పొందాలని, దళారుల చేతిలో రైతులు మోసపోవద్దన్నారు. వచ్చిన ధాన్యం వెంట వెంటనే కాంటాలు వేసి లారీలో లోడ్ చేసే మిల్లులకు తరలించాలన్నారు. కేంద్రాల నిర్వాహకులు అవకతవకలకు పాల్పడొద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య, సీసీ శ్రీను, రైతులు పాల్గొన్నారు.




# దేవాదుల కాల్వ ప్రాజెక్టుకు భూసేకరణను పరిశీలించిన ఆర్ డి ఓ

తిరుమలగిరి నవంబర్ 25 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలంలోని 10 ఆర్ తిరుమలగిరి 11ఆర్ మాలిపురం దేవాదుల కాల్వ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణను ఆర్డీవో ఆర్ వేణుమాధవరావు సోమవారం నాడు పరిశీలించారు ఆయన వెంట తిరుమలగిరి తాసిల్దార్ బి.హరి ప్రసాద్ ఇరిగేషన్ డి ఈ శ్రీకాంత్ శర్మ ఈఈ కమలాకర్ ఆర్ఐ మగ్దుం బాబా సర్వేయర్ అలెన్ జోసెఫ్ పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి

నూతనకల్.. నవంబర్ 25 ప్రభాతవార్త..



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం మర్యాదపూర్వకంగా వారిని హైదరాబాదులోని వారి స్వగృహాలలో కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం మార్కెట్ అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కావలసిన అభివృద్ధి పనులకు చేయూతనివ్వాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు భూరెడ్డి సంజీవరెడ్డి, కొంపెల్లి మల్లారెడ్డి,బండపల్లి సాగర్,దరిపల్లి వీరన్న,కోటిరెడ్డి, గాజుల వెంకటయ్య, జక్కుల లింగస్వామి, ఎంపల్ల సుమన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దు

నూతనకల్.. నవంబర్ 25 ప్రభాతవార్త.



.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని తాసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీతలు అన్నారు సోమవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో ఏర్పాటుచేసిన ఐకెపి. పిఏసిఎస్ సెంటర్లను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ దాన్యం కొనుగోలును వేగవంతం చేయడంతో పాటు ట్యాబ్ ఎంట్రీ వెంటనే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమణకర్ సీసీలు ముత్తయ్య సరస్వతి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డేటా ఎంట్రీ ని పకడ్బందీగా నిర్వహించాలి

*తుర్కపల్లి, నవంబర్ 25 ప్రభాతవాం*

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల , సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీని పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న డేటా ఎంట్రీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 40 కంప్యూటర్ల ద్వారా డేటా ఎంట్రీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డేటా ఆపరేటర్స్ ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యుమరేటర్స్ సహకారంతో ఖచ్చితమైన సమాచారాన్ని కంప్యూటర్లో నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఈనెల 25,26 తో ముగుస్తుందని తెలిపారు. ఇప్పటివరకు సర్వే చేయించుకొని వారు సంబంధిత గ్రామపంచాయతీ, ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించి సర్వే చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఎంపీఓ



వెంకటేశ్వర్లు ,సూపరిండెంట్ జే వినోద్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ అశోక్, శ్రీనివాస్, ఏ ఈ లు అనంతరెడ్డి,, మనోహర్ బాబు, ,ఏవో ఉమాశ్రీ, డిప్యూటీ తహసిల్దార్ కల్పన ,ఆర్ఐ జహంగీర్, కంప్యూటర్ డేటా ఆపరేటర్స్ పాల్గొన్నారు

## చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

*తుర్కపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త*

రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం లోని పల్లె పహాడ్ గ్రామంలోని పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని అధికారులను, మిల్లర్లను ఆదేశించారు. రైతు వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులను నమోదు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు పంపాలన్నారు . లారీలలో వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరగా దించుకోవాలన్నారు. రైతులకు ట్రక్ షీట్ త్వరగా ఇవ్వాలని, సంబంధిత



అధికారులను ఆదేశించారు. రైతుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో ఏ ఒక్క రైతు కూడా నష్టపోవడానికి వీల్లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశ నాయక్ ,అధికారులు పాల్గొన్నారు

## మండలంలో కుల గణన ఇంటింటి సమగ్ర సర్వే 98 శాతం పూర్తి

*మోటకొండూర్ ప్రభాతవార్త నవంబర్ 25*

మోటకొండూర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన ఇంటింటి సమగ్ర సర్వే నవంబర్ 9వ తేదీ నుండి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించినట్లు ఎంపీడీవో ఇందిరా అన్నారు అందులో భాగంగా మండలంలో 98 శాతం పూర్తయినట్లు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లోని గ్రామపంచాయతీలలో ఆవాస ప్రాంతంలో ఎవరైనా సర్వే నిర్వహణకుసంబంధించిన అధికారులు మీ వద్దకు రాకున్న అదేవిధంగా మీరు అందుబాటులో లేకపోవడం లేదా మీ ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో నమోదు కాని కుటుంబాల వారు సర్వే 100 శాతం నికి సహకరించాలని మండల ప్రజలకు తెలిపారు మిగిలిన కుటుంబాలు ఎవరైనా ఎవరైనా ఉన్నట్లయితే దీనికి సంబంధించిన గ్రామపంచాయతీ కార్యదర్శి గాని సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నోడల్ అధికారికి గాని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి గాని ఫోన్ ద్వారా లేదా ప్రత్యక్షంగా సంప్రదించి మీ కుటుంబాన్ని ఇంటింటి సర్వేలో నమోదు చేయించుకోవాలని ఆమె తెలిపారు

## ఆలేరు మండలం లో 98 సర్వే పూర్తి

*ఆలేరు నవంబర్ 25 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆలేరు మండలం లో ఈనెల తొమ్మిదవ తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ సత్యాంజనేయ ప్రసాద్ తెలిపారు. ఇట్టి సర్వే సుమారుగా 98 శాతం పూర్తి అయింది. ఇందులో భాగంగా మండలం లోని గ్రామపంచాయతీలలో, ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వహణకు సంబంధించిన అధికారులు మీ వద్దకు రాకున్నా ,అదేవిధంగా మీరు అందుబాటులో లేకపోవడం లేదా మీ ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో నమోదు కానీ కుటుంబాల వారు దయచేసి 100 నమోదు కొరకు అందరు కూడా సహకరించగలరు . ఇందులో భాగంగా మిగిలిన కుటుంబాలు ఎవరైనా దయచేసి మీ సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా సుపరిండెంట్, మండల ప్రజా పరిషత్ ఫోన్ ద్వారా 7331146010 లేదా ప్రత్యక్షంగా సంప్రదించి మీ కుటుంబాన్ని ఈ సర్వేలో నమోదు చేయించుకోవాల్సిందిగా ఎంపీడీవో కోరారు.

## ఆలేరు అభివృద్ధికి సహకరించాలి

*ఆలేరు నవంబర్ 25 ప్రభాతవార్త*

ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సహకరించాలని మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ శంకరయ్య అన్నారు సోమవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడారు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత హయాంలో వివిధ అభివృద్ధి పనుల కోసం 15 కోట్లు నిధులు మంజూరు చేశారని తెలిపారు ప్రభుత్వం మారడంతో అభివృద్ధి నిధులకు ఏర్పాటుచేసిన పనులు నిలిచిపోయాయి అని తెలిపారు. 12 నెలలు కావస్తున్న అనుమతులు లభించలేదని చెప్పారు. ఈ విషయంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని పలు మార్లు వినతి పత్రాలు కూడా అందజేశామని, ము,న్సిపాలిటీ అభివృద్ధి పనులకు సహకరించాలని మున్సిపాలిటీ పై ప్రత్యేక దృష్టి సారించి కృషి చేయాలని మున్సిపాలిటీ ప్రజలను తరపున విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు

## ప్రజా పాలన పథకాలపై కళాజాత

*నేరేడుచర్ల, నవంబర్ 25 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం ప్ర వేశపెట్టిన పథకాలపై సోవ ఎవారం నేరేడుచర్ల మున్సిపా లిటీలో, మండలంలోని దా చాం ం, కల ల్లారు గ్రామాలతో పాటు ఎ ట్టణంలో ప్రజా పాలన ఎ కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో బాగంగా ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ వేముల శ్రవణ్, కళాకారులు పల్లెల రాము, గంట బిక్షపతి, పల్లెల లక్ష్మణ్, కుందమల్ల నాగలక్ష్మి. ఒంటెపాక ప్రియాంక, నెమ్మాది స్రవంతి, మేడి ప్రియదర్శిని, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

*హుజూర్‌నగర్ రూరల్, నవంబరు 25, ప్రభాతవార్త:*

కార్తీక మాసం సందర్భంగా మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని గోదా సమేత శ్రీ ఆది వరాహ లక్ష్మి నృసింహ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో సోమవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని వ్రతం ఆచరించారు. కార్తీక మాస చివరి సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్, మేరిగ కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఆలయ ఈ వో ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు తిపిరి శెట్టి ప్రభాకర్, యరగాని పూర్ణ, యరగాని గురవయ్య, తిపిరిశెట్టి నవీన్, శివశంకర్, ముదుంబై లక్ష్మీ, అనసూర్యమ్మ, పుష్పలత, సక్కుబాయమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

*ఆలేరు, నవంబర్ 25 ప్రభాతవాం*



ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి అన్నదాన కార్యక్రమాన్ని, అయ్యప్ప స్వామి సన్నిధానాన్ని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాములతో కలిసి అయ్యప్ప స్వామి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదాన కార్యక్రమాన్ని ఆరో వార్డు కాంటెస్ట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప నిర్మాణం కమిటీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్, గురు స్వామి మల్లెల శ్రీకాంత్, మండల రామూర్తి స్వామి ,ఎగ్గిడి ప్రవీణ్, స్వామి, మాధవ రెడ్డి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండలంలో 96 ఇంటింటి సర్వే పూర్తి

*రాజాపేట, నవంబర్ 25 ప్రభాతవార్త.*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తో రాజాపేట మండలం లో ఈనెల తొమ్మిదవ తేదీ నుండి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ నాగవేణి తెలిపారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సర్వే సుమారుగా 96 శాతం పూర్తి అయిందని, ఇందులో భాగంగా మండలం లోని గ్రామపంచాయతీలలో, ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వహణకు సంబంధించిన అధికారులు ఇంటి వద్దకు రాకున్నా , మీరు అందుబాటులో లేకపోవడం లేదా ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో నమోదు కానీ కుటుంబాల వారు దయచేసి 100 నమోదు కొరకు అందరు కూడా సహకరించాలని కోరారు. .ఇందులో భాగంగా మిగిలిన కుటుంబాలు ఎవరైనా ఉంటే సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నోడల్ అధికారి/మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఫోన్ 9989059041ద్వారా లేదా ప్రత్యక్షంగా సంప్రదించి మీ కుటుంబాన్ని ఇట్టి సర్వేలో నమోదు చేయించుకోవాల్సిందిగా ..ఎంపీడీవో .. కోరారు.

## కస్మికంగా సందర్శించిన ప్రత్యేక అధికారి

*రాజపేట నవంబర్ 25 ప్రభాతవార్త*

రాజాపేట మండలం నర్సాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలను సోమవారం రాజాపేట మండల ప్రత్యేక అధికారి జింకల శ్యాంసుందర్, ఎంపీవో ఆవుల కిషన్ లు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు... అనంతరం విద్యార్థులకు అందించవలసిన మెనూ ప్రకారం వారికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.



హుజూర్ నగర్
వార్త

# కర్నాటకలో సహకార సంఘాల పని తీరు పరిశీలన

## - పరిశీలనకు వెళ్లిన నియోజకవర్గ పిఏసిఎస్ చైర్మన్లు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పలువురు సహకార సంఘం చైర్మన్లు సోమవారం కర్నాటక రాష్ట్రంలో ఉన్న సహకార సంఘాల పనితీరు, వాటి నిర్మాణాన్ని అక్కడకు వెళ్లి పరిశీలించారు. నల్లగొండ జిల్లా కేంద్ర సహకార సంఘం బ్యాంక్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్, రాయినిగూడెం పిఏసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, దొండపాడు పిఏసిఎస్ చైర్మన్ కోటిరెడ్డి, మేళ్లచెరువు పిఏసిఎస్ చైర్మన్ శంభిరెడ్డి, మఠంపల్లి పిఏసిఎస్ చైర్మన్ రామచంద్రయ్యలతోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన 60 మంది సహకార సంఘాల చైర్మన్లు ఈనెల 24 నుంచి 29 వరకు కర్నాటక రాష్ట్రంలోని బెంగుళూర్, కూర్గ్, రాజాసీట్, మైసూర్, శ్రీరంగ పట్టణం, మెడికేరి, దువేరి తదితర ప్రాంతాలను పర్యటించి అక క్కడి సహకార



సంఘాలను సందర్శించి వాటి అభివృద్ధి తీరును క్షేత్రస్థాయిలో చూసి అవగాహన పెంచుకొని జిల్లాలో సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడానికి సహకార సంఘాల చైర్మన్లకు ఈ పర్యటన ఎంతో ఉపయోగపడుతుందని హుజూర్‌నగర్ పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ తెలిపారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా కార్తీక అభిషేకములు

*మేళ్లచెరువు నవంబర్ 25 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం కార్తీక దీపోత్సవాలకార్యక్రమాల్లో భాగంగా కార్తీక అభిషేకములు, రుద్రాభిషేకములు, దీప ప్రార్ధనలు, దీపోత్సవములు, మహా అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి దంపతులను ఆలయ మర్యాదలతో ఆశీర్వదించారు. తదుపరి అన్న ప్రసాద వితరణ దాతలు పల్లె వెంకటరెడ్డి, అంజమ్మ, విజయభాస్కర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ప్రవల్లికలను సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో సిఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేష్, ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణఅధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ,



యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, ఓరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, చాగంరెడ్డి గోవిందరెడ్డి, సుంకరబోయిన చందర్‌రావు, వున్నూరు వెంకటేశ్వర్లు, కొప్పురావూరి పూర్ణచంద్రరావుతోపాటు ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధి కమిటీల సభ్యులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## మగవారు వాసక్టమి చేయించుకోవడం ఉత్తమం

*నేరేడుచర్ల, నవంబర్ 25ప్రభాతవార్త :*

కుటుంభ నియంత్రణ కోసం ఆడవారి కంటే మగవారు వాసక్టమి ఆపరేషన్ చేయించుకోవడం ఎంతో ఉత్తమం అని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవైద్యాధికారి పున్న నాగిని అన్నారు. సోమవారం వాసిక్టిమి పక్షోత్సవాలలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ వాసెక్టమి ఆపరేషన్ ఎటువంటి కోత, కుట్టు లేకుండా తేలికగా చేయవచ్చన్నారు. ఎటువంటి అపోహలకు పోకుండా మగవారు వాసెక్టమి ఆపరేషన్ చేయించుకోవచ్చని, ఆపరేషన్ తరువాత కూడా దైనందిక కార్యక్రమాలకు, పనులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. హుజూర్నగర్, కోదాడ, సూర్యాపేట జిల్లాలోని ఏరియా ఆసుపత్రుల్లో



ఉచితంగా వాసెక్టిమి ఆపరేషన్ చేస్తారని, ఏవరైన ఆసక్తి ఉన్న మగవారు వెళ్లి చేయించుకోవచ్చని సూచించారు. గ్రామాల్లో వాసెక్టిమి ఆపరేషన్పై అవగాహన కల్పించాలని, డిసెంబర్ 4 వరకు పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో హెల్త్ సూపర్వైజర్ ధనమ్మ, అసిస్టెంట్ నర్సయ్య, ఏఎన్ఎంలు విజయ సుశీల, రేణుక, సునిత, నాగమణి, నాగేంద్రమ్మ, భూలక్ష్మి, శిరీష, క్రాంతి తదితరులు పాల్గొన్నారు

## నేటి బైక్ ర్యాలీని జయప్రధం చేయాలి

### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపా

*నేరేడుచర్ల, నవంబర్ 24 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానలకు నిరసనగా నేడు జిల్లా కేంద్రంలో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే బైక్ ర్యాలీ జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కల్లూరు గ్రామంలో వ్యవసాయ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను ప్రతిఘటించేందుకు యావత్ ప్రజానీకం



ఉద్యమించాలని కోరారు. రుణమాఫీ చెట్టం చేయాలని రైతులు అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నప్పటికీ పట్టించుకోవడంలేదని విమర్శించారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సంవత్సరానికి 200 రోజులు అమలు చేసి రోజుకు రూ. 700వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, వ్యవసయ కార్మిక సంఘం నాయకులు సద్దల నాగరాజు, వీరస్వామి పాల్గొన్నారు

## ఎస్.సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి

### మండలం మహిళా అధ్యక్షురాలుగా మీసాల స్రవంతి

*హుజూర్ నగర్ టౌన్ ప్రభాతవార్త, నవంబర్25*

.హుజూర్ నగర్ మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన మీసాల స్రవంతిని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మహిళా విభాగం హుజూర్ నగర్ మండల అధ్యక్షురాలిగా నియోజకవర్గ శీది వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ బాబురావు హుజూర్ నగర్ టౌన్ హాల్ లో సోమవారం జరిగిన మహాసభలో నియమించి ప్రకటించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్, మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పీవీ రావు గార్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ ప్రతి శీది మహిళ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు ముందుకు రావాలని కోరారు. మహిళలు ఉద్యమంలో ముందు భాగంలో ఉండి సమన్వయంతో మాలల హక్కులను రాజ్యాంగబద్ధంగా సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెద్ద మాల సంఘ నాయకులు,వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీ సభ్యులు,ఇట్టి మల్ల బెంజిమెన్, జిల్లా కో కన్వీనర్, గొట్టిముక్కుల రాములు, లక్క మల్ల రాము,దాసరి పున్నయ్య,చప్పిడి సావిత్రి, బొల్లెద్దు అరుణ్, శ్రీనివాసపురం గ్రామ శాఖ అధ్యక్షుడు నరసయ్య, సింగారం గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు,గొబ్బె రాము, సింగారం ప్రధాన కార్యదర్శి గ్రామం వెంకన్న, కోల్లపూడి ప్రవీణ్, ఇట్టి మల్ల వినోద్, దగ్గుపాటి పెంట య్య, యువకులు పాల్గొన్నారు



## 1న హైద్రాబాద్‌లో జరిగే మాలల సింహగర్జన జయప్రదం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 25 ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరిస్తూ డిసెంబర్ 1న హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్న మాల సింహగర్జన బహిరంగ సభను విజయ వంతం చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షురాలు జంగం అఖిల అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో వి లేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలంతా ఏకం కావాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. వర్గీకరణ కోసం కొంతమంది రాజకీయంగా లబ్ది పొందడం కోసం మాలలకు అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఎన్ని పోరాటాలు చేసైనా వర్గీకరణ అడ్డుకుంటామని తెలిపారు. హైద్రా బాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న మాల సింహగర్జనకు ప్రతి ఒక క్కరు గ్రామం నుంచి పట్టణం దాకా కదిలి రావాలని ఆమె పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ, శ్రద్ధ చాలా ముఖ్యం

### - సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి

*మేళ్లచెరువు నవంబర్ 25 ప్రభాతవార్త*




స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి శ్రీవాణి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, శ్రద్ధతో మంచిగా చదువుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని, క్రమశిక్షణ, శ్రద్ధ చాలా ముఖ్యమని అన్నారు. చట్టాలు, న్యాయముల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులంతా శ్రద్ధగా చదివి అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సదస్సులో సిఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేష్, మండల విద్యా ధికారి కాకుమాను వెంకటరెడ్డి, పొనగండ్ల నారపురెడ్డితోపాటు లాయర్లు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటి సభ్యులు, గ్రామపెద్దలు, విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శివాలయాల్లో కార్తీకమాన పూజలు

*నేరేడుచర్ల, నవంబర్ 25 ప్రభాతవార్త:*

కార్తీక మాసం చివరి సోమవారం మండలంలోని శివాలయల్లో కార్తీక పూజలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు తెల్లవారు జామునే తలంటు స్నానమాచరించి సమీప దేవాలయాలకు చేరుకొని కార్తీక దీపాలు వెలిగించారు. భక్తులతో ఆలయాలకు కొత్త శోభను సంతరించుకుంది. నేరేడుచర్ల శివాలయంలో ఉగ్రదండి శివప్రసాద్ శర్మ, మండలంలోని అతిపూరాతణమైన సోమప్ప దేవాలయంలో ఇరువంటి శ్రీనివాస శాస్త్రీ, దిర్శించర్ల శివాలయంలో పణికుమార్ శర్మలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివ నామ సర్మరణాలతో ఆలయాలు మారుమ్రోగాయి. ఆలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ చైర్మన్లు రాచకొండ రామ కోటేశ్వరరావు, చిత్తనూరి సత్యనారాయణ లు ఏర్పాట్లను పర్యవేక్షించారు



# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 25 (ప్రభాతవార్త)

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్-సాహితీ దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంసెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, కుంటల శశికాంత్, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి తదితరులున్నారు.






# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా కోటి దీపోత్సవ వేడుకలు

చౌటుప్పల్, నవంబర్ 25 (ప్రభాతవార్త)

కార్తీక మాసం ఆఖరి సోమవారంను పురస్కరించుకుని గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ, ట్రినిటీ స్కూల్ యాజమాన్యం సహకారంతో స్థానిక శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు హాజరై కోటి దీపోత్సవాలను వెలిగించి వేడుకలను ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో పట్టణ మహిళలు పాల్గొని దీపోత్సవాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర చైర్మన్ గున్నా రాజేందర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కెవి.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, మహిళా ప్రతినిధులు పోలోజు శ్రీలత, బొబ్బిళ్ల సంధ్యారాణి, సింగిరెడ్డి రజిత, వెన్‌రెడ్డి అంబిక, మామిడి వెంకటమ్మ, రాజపేట శ్రీలత, బద్దం స్వప్న, చింతల సునిత, అనుష, రజిత తదితరులున్నారు.



# ఆల్‌నూర్ బైతుల్ మాల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, నవంబర్ 25 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని బంగారిగడ్డలో అనారోగ్యంతో బాధప డుతున్న మహ్మద్ హాజీ, మహ్మద్ యూసుఫ్ కుమారెత పెళ్లికి అల్ నూర్ బైతుల్ మాల్ సొసైటీ ఆధ్వర్యంలో సమకూర్చిన నగదును ఆయా కుటుంబాలకు సోమవారం అందజేశారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా తమ సొసైటీ పనిచేస్తుందని సొసైటీ అధ్యక్షులు సయ్యద్ వహీద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు హాఫీజ్, ఖమ్రుద్దిన్, ఎండి.జాఫర్, సయ్యద్ ఇబ్రహీం, మీర్ షాహద్ అలీ, ఎండి. యూసుఫ్, అతహార్ తదితరులున్నారు.



# కొనసాగుతున్న అయ్యప్ప భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 25 (ప్రభాతవార్త)

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా 5వ రోజు సోమవారం బొమ్మని నర్సింహాగౌడ్-లక్ష్మమ్మల కుమారులు బొమ్మని రాజశేఖర్‌గౌడ్-శ్వేత, అద్విక్‌గౌడ్‌లు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సి ంహా, సన్నిదాన గురు స్వాములు ఉప్పునూతతల నర్సింహా, చెవగోని మహేష్‌గౌడ్, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రామగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ తదితరులున్నారు.



# పుట్టిన ఊరిలోనే పదవీ విరమణ పొందడం అభినందనీయం

## ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 25 (ప్రభాతవార్త)



గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా అందోజు నాగభూషణాచారి ఈ ప్రాంతంలో అందించిన సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజులు అన్నారు. నాగభూషణం పుట్టిన ఊరిలోనే గొప్ప ఉపాధ్యాయునిగా పేరు గడించి నేడు అదే గ్రామ జనగాంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయునిగా నేడు పదవీ విరమణ పొందిన సందర్భంగా ఘనంగా పాలువాలతో సత్కరించారు. వారు ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో అందించిన సేవలను మిగతా ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బొబ్బిళ్ల మురళి, విశ్రాంత ఉపాధ్యాయులు మోటె సత్తయ్య, కానుగుల వెంకటయ్య, ఉపాధ్యాయులు దామోదర్, యాదగిరిలతో పాటు ఈ ప్రాంతాలకు చెందిన పాఠశాలల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఎసిఎస్ సంఘాల అభివృద్ధి మా లక్ష్యం

గరిడేపల్లి, నవంబర్ 25, (ప్రభాతవార్త) అభివృద్ధి



లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు.సోమవారం కర్ణాటకలోని మైసూర్ పిఎసిఎస్ అభివృద్ధి చెందుతున్న సంఘాలను ఎలా అభివృద్ధి చెందుతున్నాయో పరిశీలించేందుకు నల్లగొండ సూర్యాపేట ఉమ్మడి జిల్లాల చైర్మన్లు 60 మంది చైర్మన్ ల తో కలిసి ఎన్.డి.సి.సి.బి చైర్మన్ కుంభం శ్రీనివాస్ తో కలిసి అక్కడికి చేరుకున్నట్లు రాయినిగూడెం పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ తెలిపారు.మీడియాతో జుట్టు కుంద సత్యనారాయణ మాట్లాడుతూ. అక్కడి పిఎసిఎస్ సంఘాలు ఎలా అభివృద్ధి చెందాయో పరిశీలించేందుకు ప్రభుత్వం ఈ అవకాశం కల్పించిందని ఆయన పేర్కొన్నారు

# కుల గణన డేటా నమోదును పకడ్బందీగా చేపట్టాలి

చౌటుప్పల్, నవంబర్ 25 (ప్రభాతవార్త)

కుల గణనలో సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని చౌటుప్పల్ ఆర్డిఒ శేఖర్‌రెడ్డి అన్నారు. మల్కాపురంలోని అశోకా



ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డేటా నమోదు సెంటర్‌ను ఆయన సోమవారం సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సందీప్, ఎంపిఓ అంజిరెడ్డి, ఎస్‌ఓ పవన్ తదితరులున్నారు.

# కళ్యాణ లక్ష్మిన్మచెక్కుల పంపిణీ

పాలకీడు నవంబర్ 25 (ప్రభాతవార్త)



పాలకవీడు మండలం బెట్టే తండా గ్రామంలో ఇరువురు లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీమి చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ధీరావత్ శారద, మాలోత్ బుల్లి లకు ఒక్కొక్కరికి రూ 1,0016.00 విలువ గల చెక్కులు మంజూరు కాగా తహసిల్దార్ కమలాకర్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ మోతిలాల్ నాయక్ లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శివకృష్ణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేష్ శ్రీను కిషన్ వినోద్ అశోక్ నాగేశ్వరావు సురేష్ శివాజీ తదితరులు పాల్గొన్నాం

# ఘనంగా శాంతి కళ్యాణం

హుజూర్‌నగర్ రూరల్, నవంబరు 25, (ప్రభాతవార్త):

మండలంలోని బూరుగడ్డ శ్రీ నల్లకట్ట సంతాన కామేశ్వరి సమేత శంభులింగేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం స్వామి వారి శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని స్వీకరించారు. అన్నదానంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ముక్ ,తాజా మాజీ ఎంపిపి గుడెపు శ్రీనివాస్ ,ఆలయ చైర్మన్ చిమట చిన్న సైదులు , యరగాని భిక్షం తదితరులు పాల్గొన్నారు .



# దివీస్ అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు

చౌటుప్పల్, నవంబర్ 25 (ప్రభాతవార్త)

చౌటుప్పల్ మండలం మందుగ ల్‌వాడెం, మందోళ్లగూడెం, తూర్పు గూడెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో దివీస్ ల్యాబొరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డా॥ జయంత్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి దివీస్ సమకూర్చిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు ఎం.రమాదేవి, బి.సంధ్య, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, వైద్య సిబ్బంది, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.



## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

*మిర్యాలగూడ నవంబర్ 25 ప్రభాతవార్త*

చదరంగం బాలల మేధో వికాసానికి పదును పెడుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటి అన్నారు. సోమవారం స్థాని కరెడ్డి కాలనీలో ఎస్బిఐ ఏడిపి బ్యాంకు సమీపంలో డైమండ్ చెస్ అకాడమీ ని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదడుకు మేత చదరంగం అన్నారు. విద్యతోపాటు చిన్నారులు, విద్యార్థులు చెస్ క్రీడలు ఎంతోగానో ఉపయో గపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి దివ్యశ్రీ మాశెట్టితో కొద్దిసేపు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ చెస్ ఆడినారు. ఆయన వెంట మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు, మీల్స్ అన్ వీల్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ మా శెట్టి శ్రీనివాస్ (డైమండ్) మాశెట్టి గీత. మాశెట్టి ధర్మ తేజ అఖిల (జర్మనీ) కావ్య, బింద శ్రీ, దర్శిని (న్యూజిలాండ్) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి దివ్యశ్రీ మాశెట్టి మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి పతకాలను సాధించే విధంగా శిక్షణ ఇస్తు న్నానని తెలిపారు. ఇప్పటికే తన వద్ద శిక్షణ పొందిన చాలామంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చూపి మెమొ ంటోలు, పతకాలు సాధించారని తెలిపారు. ఆన్ లైన్ లో చెస్ కోచింగ్ ఇవ్వ నున్నట్లు తెలిపారు. 9246137777 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు.



## అస్తమించిన ఎర్రమందారం

### యాదగిరి మరణం సీపీఐకి తీరని లోటు

*గుండాల, నవంబరు 25 ప్రభాతవార్త:*

అనంతుల యాదగిరి మరణం సీపీఐ కి తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే హరిచంద్ర అన్నారు. సోమవారం ఆయన గుండాల మండలం మరిపడగ గ్రామంలో అనంతుల యాదగిరి పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్రను పోషించి అనేక భూ పోరాటాలను నిర్వహించారని, భూస్వాముల చేతిలో ఉన్న భూమిని భూమిలేని నిరుపేదలకు పంచిన ఘనత యాదగిరికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య సహాయ కార్యదర్శి పడకండి సత్యనారాయణ చారి, సీనియర్ నాయకులు అక్తర్ పాషా, పాల్వాయి దయాకర్ రెడ్డి, శాఖ కార్యదర్శి పానుగంటి బిక్షం ,జి వెంకన్న, మాజీ సర్పంచ్ దుంపల శ్రీనివాస్ ,సోమన్న తదితరులు పాల్గొన్నారు.



## మొబైల్ షాపుల యజమానుల అసోసియేషన్ ప్రారంభం:

*బీబీనగర్ నవంబర్ 25, ప్రభాతవార్త:*

బీబీనగర్ మండల పరిధిలోని మొబైల్ షాప్ లో యజమానుల అసోసియేషన్ ను సోమవారం సీఐ ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోల్ల శ్యామ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాసులు, బీఆర్ఎస్ నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్, పలుగుల శ్రీనివాస్, ఈ సారపు అచ్చయ్య గౌడ్, కడెం రాజేష్ బాబు, అరిగే సుదర్శన్, అసోసియేషన్ అధ్యక్షులు దిరావత్ సాగర్, ఉపాధ్యక్షులు కడెం ప్రవీణ్, జనరల్ సెక్రెటరీ ఆముద నిరంజన్, జైంట్ సెక్రెటరీ దేనుక రాఘవేందర్, కోశాధికారి పి శ్రీకాంత్, సలహాదారులు కడెం ప్రశాంత్, బానోత్ శ్రీనివాస్, భానుక ఆంజనేయులు, సభ్యులు శ్రీకాంత్, మహేష్, శంకర్ బాలయ్య, రవి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.




## వంద శాతం కుటుంబ సర్వేకు సహకరించాలి: ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి

*బీబీనగర్ నవంబర్ 25, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వంద శాతం పూర్తి అయ్యేవిధంగా సహకరించాలని ఎంపీడీవో వై శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన మండల వ్యాప్తంగా ఇప్పటివరకు సర్వే సుమారు 98 శాతం పూర్తి అయిందని తెలిపారు. గ్రామపంచాయతీ లలో, ఆవాస ప్రాంతాల్లో సర్వే నిర్వాహణకు సంబంధించి అధికారులు మీ వద్దకు రాకున్నా, అధికారులు సర్వేకు వచ్చినప్పుడు మీరు అందుబాటులో



లేకపోవడం వల్ల, ఇంటికి తాళం వేసిన సందర్భంలో గానీ సర్వేలో నమోదు కాని కుటుంబాల వారు ఈనెల 26 లోపు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శికి లేదా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నోడల్ అధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం పర్యవేక్షకుడి ఫోన్ నెంబర్ 7331146017 ద్వారా సర్వే వివరాలు తెలిపి నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు.

## పోరాడి సాధించుకున్న జీవోలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలి

### మద్దెపురం రా జు జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

*భువనగిరి, నవంబర్ 25 ప్రభాతవార్త:*

గొర్రెల కాపర్లు పోరాడి సాధించుకున్న 1016,559 జీవోలను ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జి ఎం పి ఎస్ ఆధ్వర్యంలో గొర్రెల మేకల పెంపకదారులు అనేక సంవత్సరాలు ప్రభుత్వాలపై పోరాడి 1016,559జీవోలను పోరాడి సాధించుకున్నారని వివరించారు. 1996 జూలై 9న విడుదల చేసిన 559 జీవో ప్రకారం ప్రభుత్వ బంచరాయి, పోరంబోకు, శిఖం భూములు, గుట్టల వెంట గొర్రెలు, మేకలను మేపుకోవడానికి అవకాశం ఉందన్నారు. ఈ జీవోను రాష్ట్ర ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయకపోవడం వల్ల రామన్నపేట, వలిగొండ, పోచంపల్లి, భువనగిరి, యాదగిరిగుట్ట, చౌటుప్ప ల్, నారాయణపురం తదితర మండలాల్లో ఉన్నటువంటి గుట్టలను మైనింగ్ అధికారుల సహకారంతో స్థానిక సంస్థలు ప్రైవేట్ కాంట్రాక్టర్లకు లీజుకి ఇస్తున్నారని విమర్శించారు. గుట్టలు బోళ్లను లీజుకి ఇవ్వడం వల్ల జీవాలకు మేత కొరత ఏర్పడుతుందని, ఫ్యాక్టరీలు, కంకర మిల్లులు వెదజల్లే దుమ్ము, ధూళి గడ్డి మొక్కలపై పడి వాటిని గొర్రెలు మేకలు, పశువులు మేయటం వల్ల జీవాలు శ్వాస, గర్భ కోశ వ్యాధులతో మరణిస్తున్నాయని గొర్లకాపరులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1997 ఆగష్టు1న విడుదల అయిన 1016 జీవో ప్రకారం చెరువులు, కుంటలలో ఉన్న తుమ్మ మండ మేపుకొనుటకు జిల్లా కలెక్టర్లు జీవోలను పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆయన వెంట జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మా, అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా, ఉపాధ్యక్షులు బుగ్గ చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.




## నేటితో కుటుంబ సర్వే పూర్తి

*గుండాల, నవంబర్ 24 ప్రభాతవార్త:*

మండలంలోని వివిధ గ్రామాలలోఈనెల 9 కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే నేటితో ముగుస్తుందని ఎంపిడిఓ శంకరయ్య తెలిపారు. సర్వే సుమారుగా 98 శాతం పూర్తి అయిందని, ఇందులో భాగంగా మండలం లోని గ్రామపంచాయతీలలో, ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వహణకు సంబంధించిన అధికారులు మీ వద్దకు రాకున్నా ,అదేవిధంగా మీరు వ్యవసాయ పనుల నిమిత్తం అందుబాటులో లేనివారు, మీ ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో నమోదు కానీ కుటుంబాల వారు 100 శాతం నమోదుకు సహకరించాలని కోరారు .

## బడుగు బలహీన వర్గాలకు అవకాశం ఇవ్వడం హర్షనీయం.

*మోత్కూర్ నవంబరు 25 ప్రభాతవార్త.*

42 ఏళ్ల చరిత్రలో మోత్కూరు మార్కెట్ కమిటి ఛైర్మన్ గా బడుగు, బలహీన వర్గాలకు చెందిన బీసీల ముద్దుబిడ్డ నునేముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ అవకాశం రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్ ఎస్ ) హర్షం వ్యక్తం చేసింది. సోమవారం నాడు ఆ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మోత్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ



1983 సం... ఏర్పడిన మోత్కూరు మార్కెట్ కమిటీ నాటి నుండి నేటి వరకు అన్ని రాజకీయ పార్టీలు అగ్రకులాలకే మార్కెట్ కమిటీ ఛైర్మన్ లను కట్టబెట్టడం వల్ల బీసీలు రాజకీయంగా ఎదగలేక పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వం ఈ మార్కెట్ ఛైర్మన్ లను రిజర్వేషన్లు కల్పిస్తూ జి.ఓ. తీసుకరావడం తో బీసీలతో పాటు అన్ని వర్గాల నాయకులకు ప్రాధాన్యత కల్గిందన్నారు. బీసీ వర్గానికి చెందిన విమల"గౌడ్ కు మార్కెట్ ఛైర్మన్ కు సహకరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కు తమ సమితి పక్షాన కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు చెప్పారు. ఈ సమవేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్య గిరి పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలి

*అడ్డగూడూరు, నవంబర్ 25 ప్రభాత వార్త:*



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని జిల్లా కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి అధికారి పి.లింగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని డి. రేపాక, చౌల్లరామారం, ధర్మారం ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట సరుకులను పరిశుభ్రమైన పాత్రలలో నిల్వ చేసుకోవాలని, వంటగది పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఎంఈవో నర్ర సబిత, ప్రధానోపాధ్యాయులు పద్మా, యాదగిరి, ఉపాధ్యాయులు స్వప్న నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను కలిసిన మార్కెట్ ఛైర్మన్

*గుండాల నవంబర్ 24 ప్రభాతవార్త*

నూతనంగా మోత్కూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్గా నియమించబడిన గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన నూనె మంతల విమలావెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిశారు. సోమవారం యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో మార్కెట్ ఛైర్మన్ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మార్కెట్ ఛైర్మన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ధ్యాపకృష్ణారెడ్డి ,నూనెముంతలవెంకటేశ్వర్లు ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉట్ల భిక్షం తదితరులు పాల్గొన్నారు



# దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపారి

*నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 25*

సోమవారం ఆమె నల్గొండ జిల్లా, నకిరేకల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశంతో కలిసి అదనపు తరగతి గదులను ప్రారంభించారు. విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని సొంత ప్రాంతం తో పాటు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం స్థానిక శాసనసభ్యులు విద్యా వాలంటీర్లతో పాటు, ప్రత్యేకంగా టీచర్లను ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు. విద్యార్థులు టాయిలెట్స్ ను కోరగా వెంటనే మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనం చార్జీలు పెంచడం జరిగిందని, ఉపాధ్యాయులు విద్య,భోజనం పై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన భోజనాన్ని అందించడంతోపాటు, మంచి విద్యను విద్యార్థులకు అందించాలని అన్నారు. ఇంగ్లీష్ మీడియం లో సైతం విద్యార్థులకు బాగా భోదించాలని, అలాగే అన్ని అంశాలలో నూటికి నూరు శాతం విద్యార్థులను తీర్చి దిద్దాలని,మద్యాహ్న భోజనానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే డివిజన్ వారిగా కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేస్తున్నామని, సమస్యలను కంట్రోల్ ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్లకు తెలియజేస్తే తగు చర్య తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని, చదువుపైనే దృష్టి పెట్టాలని కోరారు. శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ విద్యాపరంగా నకిరే కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2 వ స్థానంలో ఉందని, పాఠశాల మరింత అభివృద్ధికి జిల్లా కలెక్టర్ పాఠశాలను దత్తత తీసుకోవాలని కోరారు. నకిరేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గొప్పగా తీర్చిదిద్దేందుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి ఆసుపత్రి వారి ద్వారా స్థానిక ఆసుపత్రిలో 3 రోజుల పాటు నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే నకరికల్ ఏరియా ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచిందని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో కండ్లకు సంబంధించి షుగర్, గ్లూకోమా వంటి అన్ని రకాల టెస్టులు చేయడం జరుగుతుందని, కిడ్నీ సమస్య వల్ల కూడా కంటిచూపు సమస్య వస్తుందని, అందువల్ల అందరూ పరీక్షలు చేయించుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు ఉచితంగా కంటి అద్దాలు అందించేందుకు ముందుకు రావడం సంతోషమని అన్నారు. ఉచిత వైద్య శిబిరంతో పాటు, అవసరమైన వారికి ఉచితంగా విటమిన్ ఏ టాబ్లెట్లు అందించేందుకు పుష్పగిరి ఆసుపత్రి వారు ముందుకు రావాలని ఆమె కోరారు. శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ పుష్పగిరి ఆసుపత్రి మంచి కార్యక్రమాలను చేపట్టడం సంతోషమని అన్నారు. ఇప్పటివరకు 25వేల కంటి ఆపరేషన్లు నిర్వహించారని, నకిరేకల్ లో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా ప్రతిరోజు 40 మందికి చొప్పున కంటి ఆపరేషన్లు చేసి ఇంటి దగ్గర దిగబెడతారని, అందువల్ల అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిసిహెచ్ఎస్ మాతృ ,పుష్పగిరి కంటి ఆసుపత్రి నుండి దయ్యు, బొక్కా మాధవరెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, ఆగు అశోక్ పాల్గొన్నారు.







# చౌటుప్పల్‌లో కేటీఆర్‌కు ఘన స్వాగతము

*చౌటుప్పల్, నవంబర్ 25 ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం చౌటుప్పల్ మీదుగా వెళ్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఉదయం నుంచే కేటీఆర్ రాక కోసం పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ శ్రేణులు జాతీయ రహదారి వెంట ఆర్టీసి బస్టాండ్ వద్ద బారులు తీరి నిల్చున్నారు. షాలువాలు, పూలబోకేలు అందించి స్వాగతం పలికారు. ఈ సంరద్భంగా ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు సైతం తమ ప్లే కార్డులను పట్టుకుని కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. తమమకు పూర్వీకులు సంపాదించిన భూములు పూర్తిగా కోల్పోతున్నామని, తమకు మార్కెట్ ధరల ప్రకారం పరిహారం అందించి తమకు న్యాయం జరిగే వరకు తమకు పక్షాన అండగా ఉండాలని కోవేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాల్వాయి శ్రవంతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్‌గౌడ్, చండూరు జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం, ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు జాల వెంకటేశం, సందగళ్ల మల్లేశం, చింతల ప్రభాకర్‌రెడ్డి, చింతల సంజీవరెడ్డి, జాల లక్ష్మయ్య, లింగయ్య, నర్సింహా, జాల అంజయ్య, క్రిష్ణ, బిఆర్ఎస్ నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఊడుగు మల్లేశం, తాడూరి పరమేష్, బోయ భిక్షం, ఎలుకరాజు యాదగిరి, గుండెబోయిన వెంకటేశం యాదవ్, సుర్వి మల్లేశం, శ్రీనివాస్‌రెడ్డి, పర్వతాలు, కిష్టయ్య, నలపరాజు రమేష్, తోర్పునూరి నర్సింహాగౌడ్, కొండ యాదగిరి, తాళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ**

*నల్గొండ. ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 25*


ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధామ్య పథకాలకు జిల్లా అధికారులు ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు లక్ష్యాలను పూర్తిచేసేందుకు కృషి చేయాలని చెప్పారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి అంగన్వాడీలు, పాఠశాలలు, రెసిడెన్సి పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో ఎలాంటి చిన్న లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా తాను కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఆహారాన్ని తనిఖీ చేయడం జరిగిందని, అన్ని పాఠశాలలో సంక్షేమ వచక గృహాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆమె అధికారులకు అభినందనలు తెలియజేశారు. మండలాల ప్రత్యేక అధికారులు మం డల స్థాయిలో జరిగే అన్ని అంశాలపై దృష్టి సారించి ప్రత్యేక చొరవ చూపించాలని అన్నారు. ముఖ్యంగా సంబంధిత శాఖల అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా పరిశ్రమల ప్రోత్సా హక కమిటీ, టీఎస్ ఐపాస్ కమిటీకి పరిశ్రమల ఏర్పాటుకై వచ్చిన దరఖాస్తులను సమీక్షించి కమిటీ ద్వారా అనుమతులు ఇచ్చారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను మండలాల ప్రత్యేక అధికారులు పరిశీలించాలని చెప్పారు. డిఆర్ఓ అమరేందర్, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు జిల్లా అధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కాగా ఈ సోమవారం( 52) మంది ఫిర్యాదుదారులు ఫిర్యాదులను సమర్పించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.**

*సూర్యాపేట నవంబర్ 25 ప్రభాతవార్త:*

జిల్ల కేంద్రం లోని కల్లెక్టరేట్ సమావేశం కార్యాలయం నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్ల కలెక్టర్ తేజస్ స్వీకరించారు. ప్రజావాణిలో దరఖాస్తులు రాగా, ఇతర సమస్యలకు సంబంధించిన్న ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖ లకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్క రించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్య క్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీ లించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు , జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి ఎమ్మెల్యే ను కలిసిన మార్కెట్ చైర్మన్

*గుండాల నవంబర్ 24 ప్రభాతవార్త*



నూతనంగా మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించబడిన గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన నూనె మంతల విమలా వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ను కలిశారు. సోమవారం రాత్రి హైదరాబాద్ లో ఆయన నివాసంలో తుంగతుర్తి ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో మార్కెట్ చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కు విమలా వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.